


## ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేవిధంగా శ్రద్ధగా పని చేయాలి


- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

2లో...


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 29, డిసెంబర్ 2024 | 16 పేజీలు



### నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల

# జాబితాను రూపొందించాలి

మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి

లబ్ధిదారుల జాబితా తయారీపై అధికారులు దృష్టి సారించాలి

: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 28

కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై గృహ నిర్మాణ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యు త్ శాఖల అధికారులతో శనివారం సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో కనీసం రెండు లేదా మూడు మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని తెలిపారు. అలాగే పూర్తయి ప్రారంభానికి 2లో..



## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు తప్పవు

భువనగిరి రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

వివిధ రకాల సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వపరంగా కఠినంగా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు.

2లో...

# దశాబ్దకాలంగా జరగని.. డ్రైవర్ల నియామకాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య కూడా పెరుగుతుంది. వివిధ పనుల మీద వెళ్లే ప్రయాణికులు ఉదయాన్నే బయలుదేరి పనులు ముగించుకుని తిరిగి సాయంత్రానికి ఇంటికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలో రద్దీ కూడా బాగా పెరిగింది. ప్రధానంగా మహాలక్ష్మి పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చాలంటే ఇబ్బందిగానే మారింది. ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సులు మహిళలతో రద్దీగా వెళుతున్నాయి. గత సంవత్సర కాలంగా మహాలక్ష్మి పథకంతో బస్సుల్లో రద్దీ అంతా ఇంతా కాదు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచడం లేదు. ఖాళీగా ఉన్న డ్రైవర్ పోస్టులను భర్తీ చేయడం లేదు.

### పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య

గత 14 సంవత్సరాలుగా డ్రైవర్ల నియామకాలు చేపట్టకపోవడంతో ఉన్నవారితోనే ఆర్టీసీ అధికారులు కాలం దొలిపిస్తున్నారు. దీంతో ఉన్న డ్రైవర్లే

- రద్దీకి తగ్గట్లుగా పెంచని బస్సులు
- ఉన్న డ్రైవర్లతోనే డ్రైవింగ్ కొనసాగింపు
- ఒత్తిడికి గురవుతున్న డ్రైవర్లు
- డ్రైవర్ల నియామకాలు చేపట్టాలని డిమాండ్




2 లో..

## ఆపరేటర్‌ల డబ్బుల చెల్లింపులో..

# గోల్‌మాల్!

-అడ్డదార్లు తొక్కిన అధికారులు?

-జిల్లా అధికారులకు చేరని అక్విటెన్స్‌లు



భువనగిరి, ప్రభాతవార్త :

ప్రజాపాలనలో దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన ఆపరేటర్‌లకు చెల్లించాల్సిన డబ్బుల పంపిణీలో భారీ ఎత్తున నిధులు పక్కదారి పట్టాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం డిశంబర్ 28 నుంచి జనవరి 06 వరకు ప్రజాపాలన ధరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ఆరు గ్యారెంటీ స్కీమ్‌లు అమలులో భాగంగా ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ప్రజల నుంచి స్వీకరించిన ధరఖాస్తులను జనవరి 17లోపు ఆన్‌లైన్‌లో సంబంధిత అధికారులు నిక్షిప్తం చేయించారు. ఇదిలా ఉండగా ... ఉమ్మడి జిల్లా పరిధిలోని 17,030 గ్రామాల్లో ప్రజాపాలన ధరఖాస్తులను స్వీకరించారు.

2లో...

# దశాబ్ద కాలంగా జరగని డ్రైవర్ల నియామకాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

డబల్ డ్యూటీ చేస్తూ ఒత్తిడికి గురవుతున్నారు. ప్రభుత్వం మాత్రం నూతన డ్రైవర్ల నియామకాలు మాత్రం చేపట్టటం లేదు. బస్సుల్లో ప్రయాణించాలంటే ఇబ్బందిగా మారడంతో ఎంతోమంది సొంత వాహనాలతో వెళ్లి వస్తున్నారు. నాలుగు చక్రాల, ద్విచక్రాల వాహనాల్లో ప్రయాణిస్తూ పనులను పూర్తి చేసుకుంటున్నారు. ఆర్టీసీలో చివరిసారిగా 2010 సంవత్సరంలో నియామకాలు చేపట్టారు. ఆ తర్వాత నియామకాలు జరగకపోవడంతో ఉన్నవారితోనే కుస్తీ పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం కొందరు ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్నారు. వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడంతో ఉన్నవారితోనే పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పని భారం పెరిగి ఉన్న సిబ్బంది ఒత్తిడికి ఆందోళనకు గురికావలసిన పరిస్థితి నెలకొంది. నిబంధనల ప్రకారము ఉండాల్సిన డ్రైవర్లు లేకపోవడం తో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సూర్యాపేట, కోదాడ, యాదగిరిగుట్ట, మిర్యాలగూడ, నార్కెట్ పల్లి, నల్లగొండ, దేవరకొండ లో ఆర్టీసీ డిపోలో ఉన్నాయి. వీటిలో 436 బస్సులున్నాయి. 1,040 మంది డ్రైవర్లు ఉండాల్సి ఉండగా 818 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ఉన్న వారిపై భారం పడుతుంది. 8 గంటలు రోజు విధులు నిర్వర్తించాల్సిన డ్రైవర్లు 16 గంటలు నిర్వర్తించాల్సి వస్తుంది. ఈ క్రమంలో ఒత్తిడికి గురవుతున్న డ్రైవర్లు పలు రకాల వ్యాధులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. మహాలక్ష్మి పథకం కారణంగా బస్సుల్లో కెపాసిటీకి మించి ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. తరచు వాదోపవాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబల్ డ్యూటీ నిర్వహిస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. గతంలో రోడ్డు ప్రమాదాలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలుచోట్ల జరిగిన సంఘటనలు లేకపోలేదు. ఆర్టీసీ కార్మికుల సంఘాలు కూడా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. బస్సుల సంఖ్యకు అనుగుణంగా 2.6 నిష్పత్తిలో డ్రైవర్ల నియామకాలు చేపడితే ఇబ్బందులు తొలుగుతాయని పలువురు డ్రైవర్లు పేర్కొంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వయసు మీద పడిన డ్రైవర్ల విషయంలో అధికారులు ఒత్తిడి పెంచకుండా అదనపు డ్యూటీలో భారాన్ని తగ్గిస్తే ఇబ్బందులు తొలుగుతాయి. లేనిపక్షంలో సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు లేకపోలేదు. కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది సరిపడ ఉన్నారని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. డ్రైవర్ల సంఖ్య కొంత మేరకు తక్కువగా ఉన్న మాట వాస్తవమేనని నియామకానికి నోటిఫికేషన్ ఈ మధ్యకాలంలో జారీ చేసినప్పటికీ ఎవరు ముందుకు రాలేదని అధికారులు అంటున్నారు. ప్రతి సంవత్సరం గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ పేరుతో పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు కూడా ఉచితంగా అవసరమైన వారికి అందజేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ముందు ముందు ప్రయాణికుల సంఖ్య మరింత పెరగనుంది. ప్రభుత్వం కూడా బస్సుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ నేపద్యంలో డ్రైవర్ల నియామకాలు కూడా చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఆపరేటర్‌ల డబ్బుల చెల్లింపులో గోల్‌మాల్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12,34,801 ధరఖాస్తులను స్వీకరించారు. ఇందులో యాదాద్రి జిల్లాలో 3,60,825, నల్గొండ జిల్లాలో 6,11,853, సూర్యాపేట జిల్లాలో 3,62,203 ధరఖాస్తుల చొప్పున స్వీకరించిన అధికారులు జనవరి 17లోపు ఆన్‌లైన్‌లు చేసేందుకు ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాల మేరకు ఆపరేటర్‌లను నియమించి ఆన్‌లైన్ చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం ఒక్కొక్క ధరఖాస్తుకు రూ.5ల చొప్పున డాటా ఎంట్రీ ఆపరేటర్‌లకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 13,43,390లను ప్రభుత్వం విడుదల చేసింది. విడుదల చేసిన నిధులను 17 మండలాల నుంచి స్వీకరించిన 2,23,072 ధరఖాస్తులకు గాను రూ.11,15,360లను సంబంధిత మండల అభివృద్ధి అధికారుల బ్యాంకు ఖాతాలో నిధులను బదలాయింపు చేశారు. అలాగే ఆలేరు, భూధాన్‌పోచంపల్లి, భువనగిరి, చౌటుప్పల్, మోత్కూరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల పరిధిలో నుంచి స్వీకరించిన 45,606 ధరఖాస్తులకు గాను ఒక్కొక్క ధరఖాస్తుకు రూ.5ల చొప్పున రూ.2,28,030లను సంబంధిత మున్సిపల్ కమీషన్‌ల బ్యాంకు ఖాతాలో నగదులను జిల్లా అధికారులు బదలాయింపులు చేశారు. ఇదిలా ఉండగా ... నిధుల బదలాయింపు జరిగి ముచ్చటగా మూడు నెలలు కావస్తున్నా డాటా ఎంట్రీ ఆపరేటర్‌ల చెల్లింపుల నిమిత్తం బదలాయించిన నిధులకు సంబంధించిన అక్విటెన్సిలు మండల అబివృద్ధి అధికారులతో పాటు మున్సిపల్ కమీషన్‌ల నుంచి నేటికి జిల్లా అధికారులకు చేరకపోతు ఒడడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి. జిల్లా పరిధిలోని కొంతమంది మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు నిశ్పక్షపాతంగా ఎవరైతే ప్రజాపాలన ధరఖాస్తులను ఆన్‌లైన్ చేశారో వారికే నిధుల బదలాయింపు చేపడితే కొన్ని మండలాల పరిధిలోని అధికారులు మాత్రం తప్పుడు గణాంకాలు సృష్టించి ఆపరేటర్‌లకు డబ్బులు చెల్లించకపోయినా చెల్లించినట్లు జిల్లా అధికా రులకు తప్పుడు సమాచారం చేర వేశారన్న ఆరోపణలు నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఇటీవల చేరి నట్లు సమాచారం. సంబంధిత అధికారులు సైతం ప్రజాపాలన ధరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన ఆపరేటర్‌లకు చెల్లింపుల నిమిత్తం మండలాలకు, మున్సిపల్ కార్యాలయాలకు బదలాయింపులు జరిగినా రూ.13.43లక్షల నిధుల చెల్లింపులకు సంబంధించిన అక్రిటెన్సిలను సకాలంలో అందించకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం తప్పదని లిఖితపూర్వకంగా హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. కాగా నిధుల దుర్వినియోగం ఎక్కడ తమ మెడకు చుట్టుకుంటుందోనని వాస్తవంగా ధరఖాస్తులు ఆన్‌లైన్ చేసిన ఆపరేటర్‌లకు కొంత మొత్తమే చెల్లింపులు జరిగినప్పటికి పూర్తి స్థాయిలో మీరే ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసినట్లు సంతకాలు పెట్టించుకునే పనిలో నిధులను పక్కదారి పట్టించిన కొంతమంది అధికారులు ఆపరేటర్‌లతో రాజీమార్గాన్ని కుదుర్చుకుంటున్న విశ్వసనీయంగా తెలిసింది. అక్రిటెన్సీల వివరాలు జిల్లా అధికారులకు చేరితే తప్ప నిధుల దారి మళ్ళింపులపై వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేవిధంగా శ్రద్ధగా పని చేయాలి

**మేళ్లచెరువు డిసెంబర్ 28 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అన్ని శాఖల మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులతో, ఉద్యోగులతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలె క్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ ప్రతి గ్రామంలో గల పేదలందరికీ, అర్హులందరికీ అందేవిధంగా అన్ని శాఖల అధి కారులు, ఉద్యోగులు శ్రద్ధగా పని చేయాలని కోరారు. ఇందిరమ్మ సర్వే సాధ్యమైనంత త్వరగా పూర్తి కావాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, మంచినీటి పథకాలు, వీధిలైట్లు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ ఇంగ్లీష్ శ్రద్ధగా నేర్పాలని, టెన్త్ క్లాస్ ఉత్తీర్ణ తలో 3 శాతం సాధించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండాలని అన్నారు. మహిళ సమభావన సంఘాలలో కొత్త వారిని వెంటనే చేర్పించుకోవాలని, పాడి గేదెలకు, పెరటి కోళ్లకు, ఇంటర్ ప్రైజెస్‌లకు జనవరి 10లోపులో బ్యాంకు లింకేజి రుణాలు, స్త్రీనిధి రుణాలు అందజేయాలన్నారు. ఉపాధి హామీ నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందాలని, నిరుపేద కూలీలకు న్యాయం జరగాలని, నర్సరీలు శ్రద్ధగా మొక్కలు పెంచాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణీ లకు, బాలింతలకు పోషకాహారములు సక్రమంగా అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అధిక సంఖ్యలో ప్రసవాలు జరిగేందుకు శ్రద్ధ చూపాలని, మండల ప్రజలకు వైద్య సేవలు స క్రమంగా అందించాలన్నారు. మేళ్లచెరువు–కోదాడ రహదారిపై కందిబండ వద్ద పెద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించేందుకు శ్రద్ధ తీసుకుంటామన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచిత రేషన్ బియ్యం సక్రమంగా అందాలన్నారు. వ్యవసాయ అభివృద్ధికి, వ్యవసాయశాఖ, విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖలకు రైతులకు సహకరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, జడ్పీసీఈవో అప్పారావు, డిసీవో శ్రీనివాసరావు, డిఈవో అశోక్, డిఎంహెచ్‌వో కోటాచలం, డిఎల్‌పివో నారాయణరెడ్డి, పంచాయితీరాజ్ వెంకటయ్య, గోపి, ఆర్‌డబ్ల్యుఎస్ శ్రీనివాసరావు, నాగబాబు, నరేష్, గ్రిడ్ ఽఅరుణాకర్‌రెడ్డి, సిద్ధార్థ, అబినవ్, అనిల్‌కుమార్, ఐసిడిఎస్ సూర్యకళ, రమణ, హబీబున్నీసా, తహసిల్దార్ జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి, ఎస్ఐ పరమేష్, ఏపివో కన్నెకంటి శైలజ, ఏపిఎం రాంశెట్టి శ్రీనివాస్, విద్యుత్ రచ్చ వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ సీతా మహలక్ష్మి, వినోద్‌కుమార్, వ్యవసాయ శాఖ పద్మ, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, హసావత్ సుశీల, షేక్ అబ్దుల్ రహమాన్, పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, సురేష్, నాగేంద్రబాబు, సునీత, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగుల పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాను రూపొందించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సిద్ధంగా ఉన్న ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు తహసిల్దార్లు జాబితా రూపొందించాలని చెప్పారు. లబ్ధిదారుల జాబితా పూర్తి పారదర్శకంగా ఉండాలని, ఈ విషయంలో తహసీల్దార్లదే కీలక పాత్ర అని, ఈ కసరత్తును పూర్తి సాఫీగా నిర్వహించాలని, ఏలాంటి ఫిర్యాదులు లేకుండా జాబితా తయారు చేయాలన్నారు. ఇదివరకే నిర్మాణాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు .ముఖ్యంగా ఇండ్లకు విద్యుత్తు, తాగునీరు, రోడ్లు, తదితర మౌలిక సదుపాయాలపై ఆమె సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేసిందని, ఇందుకు సంబంధించి త్వరితగతిన సౌకర్యాలు కల్పించి నిర్మాణాలు పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. గతంలో ఇళ్లపట్టాలు పొందిన వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇంద్రమ్మ ఇండ్ల సర్వే సందర్భంగా ఇల్లు నిర్మించుకునేందుకు వివరాలు ఇస్తున్నారని, అలాంటి వాటికి సంబంధించి మరోసారి రెవెన్యూ అధికారులు ఇంటి సైట్, సర్వే నంబర్ తో సహా విచారణ చేయాలని, గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాల పరిస్థితులపై నివేదిక తయారు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ ఈ తిరుపతయ్య, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఆయా ఇంజనీరింగ్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి..)**

శనివారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి సిబ్బంది యొక్క హాజరు పుస్తకాన్ని పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది విధులకు రాకుండా గైర్హాజరు అయ్యారని ఆరా తీశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఓ. పి రిజిస్టర్ ను పరిశీలించి, శనివారం ఎంతమంది రోగులు ఆస్పత్రికి వచ్చారని సంబంధిత అధికారులను ఆరా తీశారు. మందుల నిల్వ గురించి అడిగి, కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు.ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో వార్డును పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ,..వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రిలో అందజేస్తున్న మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులను వృధా చేసుకోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, రాజారామ్,చిన్నా నాయక్, వైద్య అధికారులు అనిల్ కుమార్, కిరణ్, కరణ్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నాటికి ఇందిరమ్మ మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

## - హౌసింగ్ ఎండి వి.పి.గౌతమ్

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ కాలనీ సింగిల్ బెడ్ రూం ఇండ్లు పూర్తి చేయాలని హౌసింగ్ ఎండి.వి.పి.గౌతమ్ అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి చివరి నాటికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్దిదారులకు అందజేసేలా చూడాలని సంబంధిత హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలో హౌసింగ్ మంత్రిగా ఉన్న సమయంలో ఇండ్ల నిర్మాణం చేపట్టి మధ్యలో నిలిచిపోయిన పనులను పదేళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో తిరిగి నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. హౌసింగ్ కాలనీ మొత్తం 133 బ్లాక్‌లలో 2,160 ఇండ్లు నిర్మించడం కోసం పనులు ప్రారంభించగా ఇందులో 66 బ్లాక్‌లలో పూర్తి నిర్మాణ పనులు జరిగాయని, మిగతా నిర్మాణ పనులు వివిధదశల్లో పనులు జరుగుతున్నాయని మిగతా బ్లాక్‌ల స్లాబ్స్ 20 రోజుల్లో పూర్తవుతున్నట్లు అధికారులు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ ఇండ్ల నిర్మాణ పనులను ప్రతివారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పర్యవేక్షణ చేస్తున్నారని పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయని తెలియజేశారు. పనులను పూర్తి చేయడానికి అవసరమైతే ఎక్కువ మంది కూలీలను ఉపయోగించుకోవాలనితెలియజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.శ్రీనివాసులు, ఎస్ఈ వెంకటదాసు, హౌసింగ్ ఈఈ ధర్మారెడ్డి, ఏఈ పిచ్చయ్య, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి,శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మిక తనిఖీలు

**ఫర్టిలైజర్ షాపుల డీలర్లు నిబంధనలు పాటించాలి**

**నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేసినట్లయితే కఠిన చర్యలు**

**జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రావణ్ కుమార్**



**పెద్ద అడిశర్లపల్లి 28 డిసెంబర్ ప్రభాతవార్త:** విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు అమ్మకాలలో ఫర్టిలైజర్ షాపుల డీలర్లంతా వ్యవసాయ శాఖ నిబంధనలను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రావణ్ కుమార్ అన్నారు, శనివారం నాడు పీఏ పల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద వెంకటరమణ ట్రేడింగ్ కంపెనీ, జ్యోతి ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, ఫర్టిలైజర్ షాపుల్లో నిర్వహిస్తున్నటువంటి రికార్డులను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ డీలర్లు ఎరువులు, విత్తనాలు అమ్మకాలు కచ్చితంగా ఈ పాస్ ద్వారానే చేయాలని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి దానికి రసీదులు ఇవ్వాలని, ఎరువులు అధిక ధరలకు విక్రయించినట్లు అయితే సంబంధించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు, ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి రావుల పాండు తదితరులు పాల్గొన్నారు,

# దేవాలయాలు సంస్కార నిలయాలు

: మురళి గురు స్వామి.



*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 28:*

అనుముల మండలం కొట్టాల గ్రామంలో ధర్మరక్ష ఫౌండేషన్ నిర్వహిస్తున్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మురళి రాయప్రోలు గురుస్వామి మరియు ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళి గురుస్వామి మాట్లాడుతూ, దేవాలయాలు సంస్కార నిలయాలని, అటువంటి దేవాలయాలను రక్షించుకోవడం ప్రతి ఒక్క హిందువు బాధ్యత అని అన్నారు. అహల్య నది మధ్యలో వెలసిన గంగ సహిత శ్రీ స్వయంభు భ్రమరాంబ మల్లికార్జున స్వామి చాలా మహిమాన్వితుడని అటువంటి స్వామివారిని శని త్రయోదశి నాడు దర్శించుకోవడం మనందరి పూర్వజన్మ సుకృతం అని, ధర్మ రక్షా ఫౌండేషన్ వారు నాకు ఈ అవకాశం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపు తున్నానని అన్నారు. ఈ యొక్క క్షేత్రంలో ధర్మ రక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్య పూజలు కొనసాగాలని ఇంతటి మహత్కార్యాన్ని నిర్వహిస్తున్న ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ క్షేత్ర పూజారి అయిన చింతకాయల మల్లికార్జున చాలా అదృష్టవంతుడని ఈ యొక్క క్షేత్రంలో ప్రతినిత్యం పూజలు జరగాలని భజన కార్యక్రమాలు జరగాలని, ఇది ఒక యజ్ఞం లా కొనసాగాలని ఆకాంక్షించారు. అనుముల నవీన్ కుమార్ మాట్లాడుతూ ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజక వర్గంలోని ఆరు మండలాలలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంచుకొని, ధూప దీప నైవేద్యానికి నోచుకోని దేవాలయాలను పునర్వైభవం లోకి తేవాలని సంకల్పించి ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ యొక్క కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి విస్తరించి మూతబడిన దేవాలయాలకు పునర్వైభవం తేవడమే ఫౌండేషన్ యొక్క లక్ష్యం అని ఇందుకు గాను ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు కందుకూరి సైదులు, ఉపాధ్యక్షులు మేదరి సైదులు ,చింతకాయల అంజి, ట్రెజరర్ కడమంచి నగేష్, గ్రామ పెద్దలు బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి రాంబాబు, దుండిగల వెంకటేశ్వర్లు, చింతకాయల మల్లికార్జున, తోట నారాయణ, బండారు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 28*

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 1998 99 సంవత్సరంలో చదువుకున్న సుమారు 50 మంది పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ను శనివారం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వి.బి.ఎన్ ఫౌండర్స్ వినయ్. భరత్. నినను మాట్లాడుతూ..తమ ఫౌండేషన్ ను ఎలా మొదలైంది అనే ప్రస్థావనను వివరిస్తూ..కార్యకార్యక్రంలో వివరించారు. ఇతర ప్రాంతాల నుండి అప్పటి 35 మంది రీటైర్డ్ ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి




రోజుల్లో చదువుకున్న విద్యా ర్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వ కారణంగా ఉంద´న్నారు.25 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ లలిత శ్యామల, మదీన, జోస్విన్, ఇన్యాసమ్మ, సుందరి, 50మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బుసిరెడ్డి పాండురంగారెడ్డిని సన్మానించిన మోహన్ రావు గురుస్వామి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 28:*



హాలియ మున్సిపాలిటీ వాస్తవ్యులు మోహన్ రావు గురుస్వామి హైదరాబాద్ కార్యాలయం లో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం శబరిమల అయ్యప్పస్వామి ప్రసాదాన్ని పాండు రంగా రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో వజ్రతేజ రైస్ మిల్ అధినేత చిటిప్రోలు యాదగిరి, కాకునూరి వెంకటేశం, నులక వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనము అందించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి**

**నిడమనూరు 28 ప్రభాతవార్త** నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూరిబా (కే. జి. బి. వి ) పాఠశాలను శనివారం సందర్శించారు. ఆయన వంటగదిని స్టోర్ రూమ్ పరిశీలించినారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను రుచి చూసినారు వంట మనుషులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచనలు చేసి వారికి తెలిపారు. విద్యార్థుల కలిసి భోజనం చేసినారు. 9వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థినిలతో ఇంటరాక్ట్ అయ్యారు. పిల్లల యొక్క పెర్ఫార్మన్స్ పరిశీలించి పదవ తరగతి విద్యార్థుని లకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల గురించి సలహాలు ఇచ్చారు. వీరి వెంట మండల విద్యాధికారి లావూరి వెంకన్న విద్యార్థునిలు ఉపాధ్యాయు ని లు వంటచేసే పని మనుషులు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

*చింతపల్లి,డిసెంబర్28,ప్రభాతవార్త:*



హైద్రాబాద్–నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా,మరో ఇద్దరు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌లోని కర్మన్‌ఘాట్ చెందిన వనం కార్తికేయ,నల్ల నవీన్ కుమార్, ఏ.చరణ్,సమరం సందీప్ నలుగురు స్నేహితులు కలిసి శుక్రవారం మద్యాహ్నాం చందంపేట మండలం,వైజాగ్ కాలనీ చేసేందుకు కారులో కాలనీకి వచ్చి రాత్రి 11 గంటల సమయంలో తిరిగి హైద్రాబాద్‌కు వెళుతుండగా, మార్గమధ్యంలో చింతపల్లి మండలం మదనాపురం వద్ద కారులో డీజిల్ అయిపోవడంతో కారును వెనుకనుండి నెడుతున్నారు.ఈ తరునంలో మల్లేపల్లి వైపునుండి హైద్రాబాద్ వైపు వెళుతున్న టాటా ఏసి వాహనం వెనుకనుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వనం కార్తికేయ(17) తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, చరణ్,సందీప్‌లకు తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైద్రాబాద్ తరలించినట్లు తెలిపారు. మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 28:*



అనుముల మండలం హాలియా పట్టణంలోని ఉద్యోగస్తుల విశ్రాంతి భవనంలో ప్రగతి మహావిద్యాలయం 2008 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను అనుభవాలు గుర్తుకు తెచ్చుకున్నారు. విద్య బోధించినటువంటి గురువు లను శాలువాలతో సన్మానం చేసి ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు విద్యార్థులు 16 సంవత్సరాల తర్వాత అందరం కలవడం చాలా సంతోషం గా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల తెలుగు పండితులు రాజు, హిందీ పండితురాలు జమిల, వెంకటేశ్వర్లు ,పిటి సైదులు, గౌస్, రామ్ రెడ్డి, జానీ , విద్యార్థులు పాతన బోయిన సురేష్, నాగరాజు, నరేష్ , సిద్ధార్థ రెడ్డి, నాగేంద్రబాబు, విజయ, రాజ్ కుమార్, రాకేష్ రెడ్డి, లాలోజి తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటి అనసూయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*పెద్దవూర, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో కర్నాటి సీతారాంరెడ్డి సతీమణి శ్రీమతి అనసూయమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమె దశధిన కార్యక్రమానికి హాజరై, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనసూయమ్మ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార ్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, వినోద్, కెవిబీఆర్ యువసేన నాయకులు రవీందర్ రెడ్డి, ఉదయ్ కిరణ్, మేకల అనిల్, కోటి, డైమండ్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల కై నకార కృషి చిరస్మరణీయం

**కోదాడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

విశ్రాంత ఉద్యోగులు సమాజంలో ఉన్నత స్థానాన్ని గౌరవంగా జీవించేందుకు నకారా చేసిన కృషి చిరస్మరణీయమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. శనివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా సంఘ సభ్యులు అందరితో కలిసి నకారా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించి వారికి పెన్షన్ లేకపోవడం సరికాదని భావించి తన కర్తవ్యం గా, బాధ్యతగా న్యాయ స్థానానికి వెళ్లి పెన్షన్ తీసుకువచ్చేందుకు నకార చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు



ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం 70 సంవత్సరాలు నిండిన వారితోపాటు, సంఘ భవనానికి ఆర్థిక సహాయం అందించిన వారికి, డిసెంబర్ నెలలో పుట్టినరోజు జరుపుకునే పెన్షనర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, కోదాడ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సెక్రటరీ రఘువర ప్రసాద్, విద్యాసాగర్, అమృతా రెడ్డి, పొట్ట జగన్మోహన్, ఖాలీల్ అహ్మద్, భ్రమరాంబ, శోభా రాణి, మరియు కార్యవర్గ సభ్యులు, పెన్షనర్స్ పాల్గొన్నారు.





# ప్రజా వేదిక

**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఈనెల 30న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ తెలిపారు. మండలం లోని 15 గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ ఈనెల 26 తో ముగిసింది అన్నారు. ప్రజా వేదికలో చేపట్టిన పనులకు సంబంధించి వివరాలను తెలియజేయునట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రజావేదికకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మొక్కుబడిగా సామాజిక తనిఖీ

**మునగాల డిసెంబర్ 28 ప్రభాతవార్త**



మొక్కుబడిగా సామాజిక తనిఖీ నిర్వహించిన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే సామాజిక తనిఖీ 15 విడత శనివారం ఎంపీడీవో కార్యాలయం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారుల సమాచారం లోపించడంతో అధికారులు ఉపాధి హామీ సిబ్బంది సర్వే సిబ్బంది హాజరయ్యారు. సామాజిక తనిఖీపై అధికారుల నుంచి ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో సమావేశం హాజరు కాలేదని పలువురు గ్రామస్తులు తెలుపుతున్నారు. మార్చి 2023 నుంచి మార్చి 2024 వరకు నిర్వహించిన పనులపై కులం కుశంగా చర్చలు జరుపుతున్న తరుణంలో సామాజికతనికి ప్రజా వేదికగా మారాల్సిన సమయంలో ప్రజలు రాకపోవడంత జరిగిన పనులు అవకతవకలపై మొక్కుబడిగా సమావేశం నిర్వహించి ముగింపు చేశారు. దీంతో ఉపాధి హామీ సిబ్బంది ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. అవకతవకలపై ఎలాంటి ఒత్తిడి లేకపోవడంతో అధికారుల మధ్య ఉపాధి హామీ సిబ్బంది మధ్య సమావేశం నిర్వహించారు. ఏదేమైనాప్పటికీ సమావేశం బహిరంగంగా ప్రజల మధ్యన నిర్వహించాల్సి ఉండగా కప్పి పెడుతూ ఉపాధి హామీ సిబ్బందికి ఉన్నత అధికారుల మద్దతు లభించిందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. మండల ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా అధికారి సమక్షంలో ఈ సమావేశ నిర్వహించడం గమనార్హం. ఈ విషయమై జిల్లా ఉన్నత అధికారులు సమగ్ర నివేదిక అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# లక్ష డప్పు కుల వెయ్యి గొంతుకుల ను విజయవంతం చేయాలి

**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



ఫిబ్రవరి 3న హైదరాబాదులో జరిగే లక్ష డప్పు కుల వెయ్యి గొంతుకుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నడిగూడెంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు మిట్టగనుపుల మోసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పుల నాగార్జున, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాట్లాడుతూ ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి జీవంతం చేయాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు సంబంధించి ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దున్న అభినయ్, రాజేష్, వేణు, భాను, దున్న శ్రీనివాస్, నాగేశ్వరరావు, ప్రవీణ్, గురవయ్య, వంశీ, శ్రీకాంత్, రవి, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి తీరని లోటు

**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం రాజకీయ రంగానికే కాకుండా కార్మిక వర్గానికి కూడా తీరని లోటు అని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు నడిగూడెం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో శనివారము ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. భారతదేశ ఆర్థికమాన్యం కారణంగా అధోగతి వైపు నడుస్తున్న సందర్భంలో తన మేధాశక్తితో కొద్ది రోజుల్లోనే దేశాన్ని పురోగమన వైపు నడిపారని పాలకులు ఆయన వారసత్వాన్ని కొనసాగించాలన్నారు ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని గత ఎనిమిది



నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి వారిని ఆదుకోవాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు చిమట నాగరాజు గంటపొంగు వెంకన్న, వెంకటమ్మ , అనిల్, డి సురేష్ పి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

**కోదాడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**



స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు శనివారం ఘనంగా నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి, మౌనం పాటించి సంతాపం తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ ఆర్ బిఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రి, ప్రధాన మంత్రి గా మన్మోహన్ సింగ్ భారత దేశ ఆర్థకాభివృద్ధికి అవిశ్రాంత కృషి చేశారన్నారు. ఆర్థిక మార్గదర్శి, ఆర్థిక సంస్కరణల సాధకుడి గా ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ మరణం భారత జాతికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మానందం, చిన్నప్ప, శ్రీనివాస రావు, ముక్తార్, వీరబ్రహ్మాచారి, రామకృష్ణ, బాల స్వామి, కరుణ, కల్యాణి, కనమ్మ, సునీల, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ

**మునగాల డిసెంబర్ 28 ప్రభాతవార్త**



దివ్యంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్న సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటుచేసుంది. వివరాల్లోకి వెళ్తే మునగాల గ్రామానికి చెందిన వాసా శ్రీనివాసరావు కళావతి దంపతులు కుమారుడు వాసా దిలీప్ మండల కేంద్రంలో ప్రజ్ఞా పాఠశాల నందు పాఠశాల స్థాయి విద్యను పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించారు. గత పది సంవత్సరాల క్రితం అమెరికాలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉద్యోగం చేస్తున్నా రు. తన పుట్టిన గ్రామ ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనతో, దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్లను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేశారు. శనివారం మండల కేంద్రంలోని శివాలయం దేవస్థానం నందు తన కుటుంబ సభ్యుల సమక్షంలో 12 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వాస .దిలీప్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ఊరికి ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం దైవ కార్యక్రమాల కోసం తన సంపాదించిన సంపాదనలో 10 వెచ్చించి ప్రతి సంవత్సరం ఇదే విధంగా సేవా కార్య క్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసా దిలీప్ యశస్విని దంపతులు, వాస శ్రీనివాసరావు కళావతి దంపతులు, గోవింద రావు పుష్పలత దంపతులతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**నడిగూడెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

202526 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశానికి గాను గురుకుల విద్యాలయాల సంస్థ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రవేశ పరీక్ష 2025 ఫిబ్రవరి 23న నిర్వహించనున్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు దరఖాస్తులు ఫిబ్రవరి 1 వరకు ఆన్లైన్ లో చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష రుసుము 100 రూపాయలు ఆన్లైన్లో చెల్లించి దరఖాస్తులు గురుకుల విద్యాలయాల సంస్థ వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలి. బిసి, ఒసి మైనార్టీ విద్యార్థులు 9 నుంచి 11 సంవత్సరాలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 9 నుంచి 13 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి 1,50,000 వేలు, పట్టణ ప్రాంతం వారికి రెండు లక్షలకు ఆదాయం మించకూడదు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్నట్లుగా ఆ పాఠశాలల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకొని దరఖాస్తు చేసుకోవాలి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# సమస్యలు పరిష్కరించాలని టోకెన్ సమ్మె

**మల్యాల, ప్రభాతవార్త** అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సిఐటియు ఇచ్చిన రెండు రోజుల టోకెన్ సమ్మె లో భాగంగా శనివారం మల్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు నిరసనలో పాల్గొన్నారు , రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో వివిధ క్యాడర్లో పనిచేస్తున్న 60 వేల మంది పంచాయతీ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు నాయకురాలు దేవమ్మ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం, నాయకులు శ్రీనివాస్, బోనాల మల్లేశం ,కమిటీ సభ్యులు ఉప్పరి రవి, నర్సమ్మ, డప్పు రవి పాల్గొన్నారు,

## లంబాడీల సభను విజయవంతం చేయాలి
### -తేజావత్ వాసునాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

జనవరి 12న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే లంబాడీల సభను విజయవంతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్‌వాసునాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీ గిరిజనుల దామాషా ప్రకారం 10 శాతం రిజర్వేషన్ కేంద్రం ప్రభుత్వం చట్టబద్దత చేయాలని భారతదేశంలో లంబాడీల ఆరాధ్య దైవం దేవుడిగా పూజించే సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న కేంద్ర ప్రభుత్వం నేషనల్ హాలిడేగా ప్రకటించాలని ఈ రాష్ట్రంలో అధిక జనాభా గల లంబాడీలు వారు ప్రేమించే స్వభావించే శీతల భవాని పండగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలని, గత ప్రభుత్వం లంబాడీ తండాలను పంచాయతీలుగా గుర్తించారు. వాటిని ప్రస్తుత ప్రభుత్వం రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేసి తద్వారా ఈ రాష్ట్రంలోని నిరుపేదలకు గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులను గుర్తించి నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థికంగా సామాజికంగా విద్య, వైద్యం అనేక రంగాలలో వెనుకబడి ఉన్నటువంటి వారిని ఆదుకోవాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా

## భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12వేలు ఇవ్వాలి

*నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి భూమి లేని వ్యవసాయ కార్మికులకు 12వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమి లేని వ్యవసాయ కార్మికులకు 12వేలు ప్రతి కుటుంబానికి ఇస్తానని వాగ్ధానం చేసి సంవత్సరం దాటిపోతున్న నేటికి పేదలకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని అర్హులను గ్రామ సభల ద్వారా గుర్తించి అందరికీ వర్తింప చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని స్థానిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని పేదలకు ఈ పథకాన్ని వర్తింప చేయడంతో ఉపాధిహామి పని దినాలను కొలమానం చేస్తూ ఇవ్వాలని

## ఖానాపూర్ జోన్ కబడ్డీ అసోసియేషన్ సెలక్షన్స్

*నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు ఖానాపూర్, నెక్కొండ, చెన్నారావుపేట కబడ్డీ అసోసియేషన్ జోన్ సెక్రటరీ గాదెపాక బాబు ఆధ్వర్యంలో మినీ స్టేడియం నర్సంపేటలో జరిగిన ఇంటర్ జోనల్ ఖానాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండల సబ్ జూనియర్ బాలికల కబడ్డీ సెలక్షన్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ మండలలకు చెందిన క్రీడాకారుల విద్యార్థుల సెలక్షన్స్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ యొక్క సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి సెలక్షన్స్ అయిన క్రీడాకారులు జనవరి 5వ తేదిన సంగెం మండల కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఇర్ప వీరస్వామి, నెక్కొండ మండల కబడ్డీ అసోసియేషన్ ప్రధాన

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి
### -డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి

*చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

ఇచ్చిన హామీలు నెరవేర్చాని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలం కాల్‌నాయక్‌తండా నుండి యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గుగులోతు నరేష్, బానోతు రవి, బానోతు రమేష్‌లు భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే రోజుల్లో తెలంగాణలో అధికారం బిజెపిదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనపై ప్రజల తరుపున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను

## మడిపల్లి గ్రామంలో ఉచితపశు వైద్య శిబిరం

*నెక్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

మండలంలోని మడిపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాదుల చికిత్స శిబిరం,

చాలీచాలనీ జీతాలతో ప్రభుత్వ వైద్యరంగంలో ఏఎన్ఎంలుగా విద్యా సంస్థలలో కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు పనిచేస్తున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తక్షణమే రెగ్యూలరైజ్ చేయాలని తదితర అంశాలపై మానుకోట సభలో తీర్మానం చేస్తున్నామని కావున లంబాడీ విద్యార్థి ఉద్యోగ వ్యాపార కార్మిక కర్షాక వ్యాపారులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భూక్య జగన్‌నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జాటోతు తిరుపతినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్యనాయక్ పాల్గొన్నారు.




నిర్ణయించడం దుర్మార్గమైన చర్య అని ఉపాధిహామి పథకంలో 100 రోజులు పని పూర్తి చేసిన వారికి మాత్రమే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కాదని ఉపాధిహామిలో గత కొన్ని సంవత్సరాల నుండి పనులు సమక్రమంగా జరగటం లేదని పనులు గుర్తించు చర్యలను అధికార యంత్రాంగం సరిగ్గా నిర్వహించలేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రుద్రారపు లక్ష్మీ, బస్కె మొగిళి, పెండ్యాల సారయ్య, బాబు, పెండ్యాల సారయ్య, రైతు సంఘం నాయకులు ఎస్‌కే అన్వర్, మంకాల శ్రీనివాస్, వరంగర వనాచారి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




కార్యదర్శి మొగిళి పవన్‌కళ్యాణ్, స్టేడియం ఇంచార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వెంకన్న, లావణ్య, రాణా ప్రతాప్, బాలాజీ, దాదాపు 80మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



కైవలసం చేసుకొని నర్సంపేట గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. అలాగే కార్యకర్తలు ఐక్యతను చాటుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్‌గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, బిజెపి నాయకులు అబ్బురబోయిన రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక పశువైద్య అధికారి డా.మమత, ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కే.రఘువీర్, గోపాలమిత్రలు రావుల రాజు, ఎస్.రామరాజు, ఎన్.బిక్షపతి,

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు జల్లి విద్యార్థి

*చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పోలోజు రామ్‌చరణ్ 9వ తరగతి విద్యార్థి 60 కేజీల రెస్లింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.సరళ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుగులోతు బిక్షపతి తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థి సత్తా చాటాడన్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 30, 31, 1 తేదిలలో హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో జరుగుతాయన్నారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు నాగేశ్వరచారి జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత, అశోక్, శైలజ, అనిత, సుభాష్, పద్మావతి తదితరులు అభినందించారు

## యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా ముద్రబోయిన శ్రీకాంత్

*నెక్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన ముద్రబోయిన శ్రీకాంత్‌ని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ తెలిపారు. ఈ మేరకు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శ్రీకాంత్‌కు నియమక పత్రాన్ని అంద జేశారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

*చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సముచిత న్యాయం లభిస్తుందని మాజీ ఎంపిటిసి మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రమాబాయి రాథోడ్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ముతండాలో పంచాయతీ కార్యదర్శి బోడ అవినాష్ సర్వే అధికారి బాపునగర్ కార్యదర్శి రవిల ఆధ్వర్యంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందన్నారు. కాగా పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మైబుసింగ్‌రాథోడ్, కొర్ర మోహన్, మాజీ వార్డు మెంబర్లు రవి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు పాల్గొన్నారు.



# రెండవరోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా




**మర్రిగూడ,డిసెంబర్28,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ముందు తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం రెండవరోజు టోకెన్ సమ్మె నిర్వహించారు.ఈ సమ్మెలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని ,సరిపడా గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాలను పరశుభ్రంగా ఉంచుతూ ఎన్నో సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వా లు మారినా వారి బ్రతుకుల్లో వెలుగులు ఉండటంలేదని అన్నారు. ఇకనైనా కనీస వేతనం అమలు చేసి న్యాయమైన డిమాండ్‌లు పరిష్క రించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో చేతివృత్తుదారుల సంఘం మండల కన్వీనర్ సల్వోజు రామలింగాచారి, గ్రామపంచాయతీ



యూనియన్ కార్యదర్శి ఊరిపక్క లింగయ్య,పోలెపల్లి రాములు,నల్లవెల్లి యాదయ్యయ, నక్క నరసింహ,మాడుగుల నరసింహ,పోతరాజు కృష్ణయ్య, పెరుమాండ్ల మంజుల,ఒంపు ముత్తమ్మ, జిల్లా అమృత,కలకొండ సుజాత, బొమ్మిడి మోసయ్య,తుప్పరి యాదయ్య,ఊరుపక్క వెంకటయ్య,చెక్క పెంటయ్య, వట్టిపల్లి సాయి,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి

**చండూరు రూరల్,డిసెంబర్28,ప్రభాతవార్త:.**



చండూరు మండలంలోగల పుల్లెంల గ్రామం మండలంలోనే మేజర గ్రామ పంచాయతీ గతంలో పుల్లెంల,ఇడికుడ,గ్రామ పంచాయతీలను కలిపి ఒక ఎపిటిసిగా ఏర్పాటు చేశారు. గతంలో మండలంలో పుల్లెంల గ్రామంలో ఉన్న ఓటర్లకంటే తక్కువ ఓటర్లు ఉన్న గ్రామ పంచాయతీలను ఒకే ఎంపిటిసి పరిధిగా ఏర్పాటు చేశారు.ప్రస్తుతం పుల్లెంల గ్రామంలో 2447 ఓటర్లు ఉన్నారని,తమ గ్రామాన్ని ఒకే ఎంపిటిసి పరిధిగా ఏర్పాటు చేయాలని శనివారం బిజెపి నల్లగొండ అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డితోపాటు గ్రామానికి చెందిన పలువురు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బొబ్బల మురళీ మనోహర్‌రెడ్డి, నకిరేకంటి లింగస్వామి గౌడ్, పిన్నింటి నరేందర్‌రెడ్డి,కర్నాటి శివకుమార్, శాంతి స్వరూప్ పాల్గొన్నారు.

## పూరి పడాయి దేశ్‌కి భళాయి పోస్టర్ ఆవిష్కరణ

**మర్రిగూడ,డిసెంబర్28,ప్రభాతవార్త:**



భారత దేశంలో బాలికలు చదివినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సిఐ నవీన్‌కుమార్ అన్నారు.బెంగుళూరుకు చెందిన చైల్డ్ రైట్ అండ్‌యు ,ఎఫర్డ్ స్వచ్ఛంధసంస్థ ఆధ్వర్యంలో పూరి పడాయి దేశ్‌కి భళాయి వాల్ పోస్టర్‌ను శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనంతుల నవీన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బాలికలు బాలికలు విద్యావంతులు అయినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకొచ్చినప్పుడే దేశం అభివృద్ధి పథంలోకి వెళుతుందని అన్నారు. స్వచ్ఛంధసంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలలో ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రజలు చైతన్యవంతం అయినప్పుడే మహిళలపై దాడులు జరగవని అన్నారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి, తహసీల్దార్ తారక రామన్, ఆర్ఐ శ్రీనివాస్,మహిళా పోలీస్ అధికారులు శిరీష,గీత, రాజపేట తండా మాజి సర్పంచ్ నూన్‌సావత్ సక్కుబాయి బిచ్చ నాయక్, మర్రిగూడెం సీనియర్ పాత్రికేయులు మహేశ్వరం సతీష్,తెలంగాణ రాష్ట్ర ఫ్లోరోసిస్ విముక్త పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్,గొట్టిముక్కుల ప్రకాష్, వనమాల మహేష్,బొమ్మిడి భిక్షం,పగడాల అంజి, పాల్గొన్నారు.

## రైతు సేవా సహకార సంఘం ప్రహరీగోడకు శంకుస్థాపన

...చైర్మన్ కోడి సుష్మ వెంకన్న



**చండూరు,డిసెంబర్28,ప్రభాతవార్త:.**రైతు సేవా సహకార సంఘం చండూరు ఆవరణలో సంఘం స్వత నిధులు 13 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ప్రహరీగోడ నిర్మాణానికి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న శనివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ గండమల్ల శ్రీనివాసులు,డైరెక్టర్లు బోడ ఆంజనేయులు, కట్ట భిక్షం,చింత శకుంతల, మిట్టపల్లి రాజు,చెరుపల్లి ఆంజనేయులు,దుబ్బాక రాములు,బసవత్ ఘంసిరాం,గిరి సత్తయ్య,అచ్చిన శ్రీనివాసులు, డోలె నర్సాజి,మొగుదాల దశరథ,సఘం సిబ్బంది సాగర్‌రెడ్డి, కొత్తపాటి సతీష్, ఇడికోజు నాగరాజు,పున్న సైదులు, రాంగోపాల్, రామకృష్ణ, జానయ్య, జగదీష్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలి

**చండూరు రూరల్,డిసెంబర్28,ప్రభాతవార్త:**



రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని గుండ్రపల్లి గ్రామ మాజి ఉప సర్పంచ్ కాసాల వెంకట్‌రెడ్డి అన్నారు.గుండ్రపల్లి గ్రామం నుండి లక్కినేని గూడెం వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డుపై ప్రయాణి కులకు అడ్డంకిగా మారాయని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ లక్కినేనిగూడెం దగ్గరలోని ఎదురుగడ్డ ప్రాంతంలో ప్రమాదకర మూలమలు ఉందని,ఇట్టి మలుపువద్ద పిచ్చి మొక్కలు డాంబర్ రోడ్డును కప్పివేయడంతో ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించలేక ఇటీవల ఒక వ్యక్తికి యాక్సిడెంట్ జరిగిందని తెలిపారు.వెంటనే ఇట్టి రోడ్డు మార్గాన్ని ఇరువైపులా వైశాల్యం మేరకు రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు.

## దొంగల హల్‌చల్

**నార్కట్‌పల్లి,డిసెంబర్ 28 ప్రభాతవార్త**



పట్టణ ప్రజల్లో భయభ్రాంతులు నింపుతూ దొంగలు హల్‌చల్ సృష్టిస్తున్నారు. రాత్రి పూట దుకాణాల్లో ఇళ్ళలో మాటువేసి మరీ దొంగతనాలకు పాల్పడు తున్నారు. శుక్రవరాం రాత్రి పట్టణ కేంద్రంలోని రెండు దుకాణాల్లో చోరీ జరిగిందని ఆయా దుకాణాల యజ మానులు తెలిపారు. నార్కట్ పల్లి టిఎస్ఆర్‌టిసి బస్‌డిపో ఎదురుగా ఉన్న బండారు శ్రీనివాస్‌కి చెందిన కిరాణ షాపు, బండారు సందీప్‌కు చెందిన బట్టల షాపు వారు సిసి కెమెరాల ఆధారంగా తెలిపిన వివరాల ప్రకారం రాత్రి 1.30 గంటల సమయంలో గుర్తుతెలియని దుండగుడు షాపుల వెనుకనుండి తలుపులు పగలకొట్టి లోపలికి చొరబడి సిసి కెమెరాలకు చిక్కకుండా జాగ్రత్తపడుతూ కౌంటర్‌లోని డబ్బులు , సిగరెట్ ప్యాకెట్లు దొంగిలించాడని తెలిపారు.ఉదయం పూటనే రిక్కి చేసి సిసి కెమెరాలకు చిక్కకుండా జాగ్రత్త పడినట్లు తెలిపారు.దీన్ని బట్టి దొంగలు ఉదయం పూట నిషితంగా గమనించి రాత్రి మాటువేస్తున్నారు కావున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు భయాందోళణ చెందుతున్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

...డిఆర్‌డివో పిడి శేఖర్‌రెడ్డి

**నాంపల్లి,డిసెంబర్28,ప్రభాతవార్త:** ప్రభుత్వం కేటాయించిన శ్రీనిధి లబ్దిదారుల ఎంపిక ,బ్యాంకు లింకేజి 100 శాతం పూర్తి చేయాలని డిఆర్‌డివో పిడి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం నాంపల్ల మండల సమైక్య సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన బ్యాంకు లింకేజి, శ్రీనిధి, పెరటికోళ్ల పెంపకం, పాడిగేదెల లబ్దిదారుల ఎంపిక, ఎంటం ్రపెజెస్‌పై పలు విషయాలు చర్చించారు. ఫిబ్రవరి మాసంలోగా 100శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో శ్రీనిధి, మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంటక ఇందిర, ఏపిఎం వినోద్ కుమార్, ఏపివో జి.వెంకటేశం,సిసిలు,వివోఏలు,ఈసి మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.



## బిసి విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ



**చండూరు,డిసెంబర్28,ప్రభాతవార్త:** బిసి విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ నల్లగొండ జిల్లా బిసి హాస్టల్‌లో ఆవిష్కరించారు.బిసి విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధుయాదవ్ ఆధ్వర్యలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. జనవరి 8న ఇందిరాపార్కు వద్ద విద్యార్థుల సమర శంఖారావం సభ నిర్వ హించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి బిసి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. సిఎం ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సఘం జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్ గౌడ్, బిసి హాస్టల్, ఏ,బి హాస్టల్ ఇంచార్జ్ గుండెబోయిన శివయాదవ్, జనల్ సెక్రటరీ ధరావత్ మురళి, బుర్రి అనిల్,బుర్రి ఉదయ్, శంకర్, తదితరులుపాల్గొన్నారు.

## కర్నాటి అనసూయమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి

**పెద్దవూర, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కర్నాటి అనసూయమ్మ దశదిన కార్యక్రమంలో శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు అయినటు వంటి కర్నాటి మల్లారెడ్డిని పరామర్శించడం జరిగింది. ఈ కార ్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ ఎడవెల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, పెద్దవూర ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, బోయ నరేందర్ రెడ్డి, కర్నాటి వినోద్ రెడ్డి, ఉదయ్ కిరణ్, పూన్ రెడ్డి రవీందర్ రెడ్డి, బొలిగొర్ల కోటి, మేకల అనిల్, పరమేష్, నవీన్,కోటేష్, పాకాల కోటేష్, ఆనంద్, మహేష్, రమేష్, గజ్జల నాగార్జునరెడ్డి, గజ్జల శివానందరెడ్డి, ఇస్రం లింగస్వామి, పోలోజు రమేష్ చారి, కూన్‌రెడ్డి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలకు స్వర్ణపతక విరాళం



నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 28

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ విద్యార్థులలో ప్రతిభావంతులను మరింత ప్రోత్సహిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల టాపర్ కు ప్రతిఏటా స్వర్ణపతకం అందించేందుకై పోలీసు శాఖ ఏసిబిలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న చౌగాని యాదగిరి గౌడ్ తన కుమారుడు కీ.శే. శ్యాంప్రసాద్ జ్ఞాపకార్థం ఒక లక్షా ఇరవై ఐదువేల రూపాయిలు 1,25,000 నగదును విరాళం ఇవ్వారని కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య తెలిపారు. పేదరికం కారణంగా పెద్దగా చదువుకోలేక చౌగాని యాదగిరి ఈ తరం విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని స్వప్నిస్తుంటారు.వీరు నకిరేకల్ మండలం పాలెం వాస్తవ్యులు.గత ఐదేండ్ల క్రితం వీరి చిన్నకుమారుడు శ్యాంప్రసాద్ గౌడ్ చెన్నైలో ఇంజనీర్ గా పనిచేస్తూ రోడ్డుప్రమాదంలో మరణించారు.కీ.శే. శ్యాంప్రసాద్ గౌడ్ ఎన్ ఐ టి బెంగూళూరులో ఇంజనీరింగ్ అభ్యసించారు. తన కుమారుడి స్మారకార్థం గోల్డ్ మెడల్ ఏర్పరచడం సముచితంగా ఉంటుందని చౌగాని యాదగిరి గౌడ్ భావించారు.ఇట్టి డబ్బును కళాశాలలో శాశ్వత డిపాజిట్ గా ఉంచి దీని పైన వచ్చే వడ్డీతో ప్రతిసంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ టాపర్ కు శ్యాంప్రసాద్ గౌడ్ పేరు మీద గోల్డ్ మెడల్ ఇస్తామని ప్రధానాచార్యులు చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బడుగుబలహీన వర్గాల విద్యార్థులను ప్రోత్స హించేందుకు స్వర్ణపతక దాతగా ముందుకు వచ్చిన చౌగాని యాదగిరి గౌడ్ కు ప్రధానా చార్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్వర్ణ పతకాల ఏర్పాటు విద్యార్థుల్లో పోటీని పెంచి ప్రతిభ వెలికితీతకు దోహదపడగలని, డా. బిఆర్ అంబేద్కర్ పే బ్యాక్ టు సొసైటీ నినాదాన్ని అందుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వర్ణపతక విరాళం అందించిన చౌగాని యాదగిరిని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, ప్రజా ప్రతి నిధులు,పట్ట ణప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, కళాశాల డోనర్స్ కమిటీ,సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



## గొర్రె పాట మాధవరావుకు నివాళులర్పించిన అక్కినపల్లి వీరస్వామి



నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 28

నకిరేకల్ సెంటర్లో మానవ హక్కుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అలుపెరగని మానవ హక్కుల ఉద్యమ బాటసారి గొర్రెపాటి మాధవరావు కి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి మాట్లాడుతూ మాధవరావు ఈరోజు ఉదయం ఏడున్నర గంటలకు గుండెపోటుతో మృతిచెందినాడని, అతని మరణం హక్కుల ఉద్యమానికి తీరని లోటని అన్నారు. మాధవరావు విద్యార్థి దశ నుండే ప్రగతిశీల భావజాలం కలిగినటువంటి పిడీఎస్ యూ లో పనిచేస్తూ అనేక విద్యార్థి పోరాటంలో పాల్గొన్నారు అని, తరువాత నిజామాబాదులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే అనేక కార్మిక రైతాంగ పోరాటాలలో తగు న్యాయ సలహాలు ఇస్తూ అనేక ఉద్యమాలకు బాసటగా నిలిచినారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర బాధ్యులుగా, రాష్ట్ర అధ్యక్షులుగా వుంటూ అటు ప్రభుత్వం నుండి, మరియు ఇతర వ్యవస్థల ( వ్యక్తుల)నుండి జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను ఎప్పటికప్పుడు నిజనిర్ధారణ చేసి బాహాటంగా గొంతెత్తి సమాజానికి చాటి చెప్పిన హక్కుల కార్యకర్త అని అలుపెరుగని మానవ హక్కుల బాటసారిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, కార్యదర్సు లు జి వెంకటరమణ సిహెచ్ కాశీరాం, పుట్ట సత్తయ్య బహుజన మహాసభ గజ్జి రవి, తీదిశి జిల్లా నాయకులు బి లింగయ్య, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు తిరుగుడు రవి యాదవ్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు సిహెచ్ వెంకట్రాద్రి, వై కిరణ్ మరియు ఓబీసీ సంఘం కారింగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి అంజమ్మ, సుంకరి వెంకమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా ఒక్కో మృతురాలి కుటుంబానికి రూ. 10వేలు చొప్పున పంపించిన రూ. 20వేల నగదును పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు శనివారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంఛార్జ్ పట్ల జనార్దన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్, కురుపటి లింగయ్య, అనంతుల శంకర్, పోలగోని శ్రీశైలం, రూపని ఎల్లయ్య, రూపని నర్సింహ, బోయ స్వామి, మర్రి యాదయ్య, మాదగోని నరేష్, వేముల లింగయ్య, మేకల శ్రీహరి, కురుపటి ఎల్లయ్య, సాగర్ల ఎల్లయ్య, పాలకూరి కాశయ్య, ఉయ్యాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నకిరేకల్, ప్రభాతవార్త డిసెంబర్ 28



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కోంపల్లి సైదులు యిటీవల అనారోగ్య కారణాలతో మరణించారు.వారిది నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో చలించి పోయిన ఎస్ ఎస్ సి (20022003) బ్యాచ్ విద్యార్థులు అందరూ కలిసి అతని భార్య భవాని మరియు పిల్లలకు 30,500/రూపాయలు అతని కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో పుట్ట రమేష్, శ్రీను, యల్లయ్య, సత్య నారాయణ, రాజు, నరేందర్, జానయ్య, భిక్షం, ఎల్లేష్, యుగేందర్, ఉపేందర్, రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య



నార్కట్పల్లి,డిసెంబర్ 28 ప్రభాతవార్త భార్యాభర్తల గొడవ కారణంగా యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎస్.కె.రేష్మ భర్త గౌస్ (31) తను అద్దెకు ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకుని సాయంత్రం మృతిచెంది ఉండగా గమనించిన తండ్రి మహ్మద్ వెంటనే కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారాన్ని అందించారు.భార్యాభర్తల కలహాల కారణంగానే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె తండ్రి ఆరోపించారు.ఆయన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దౌర్జన్యం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలి

నార్కట్పల్లి,డిసెంబర్ 28 ప్రభాతవార్త



గత 50 ఏళ్ళుగా తాము గ్రామంలో తాత ముత్తాతలనుండి గోరీలు, స్మశానాలు, పశువుల దొడ్లు, సాగు వంటి వివిధ రూపాలుగా గ్రామంలోని 410 సర్వే నెంబరులో గల భూమిని అనుభవిస్తున్న పట్టాదారులు మరియు కబ్జాదారులయిన గ్రామస్థులను నార్కట్పల్లి మండలానికి చెందని గూడూరు మమతారెడ్డి భర్త మధుసూదన్ రెడ్డి ఇన్ని సంవత్సరాలలో రాని వ్యక్తి హఠాత్తుగా ఇది తనకు చెందిన భూమి అని వచ్చి తమను బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ మండల తహశిల్దార్కు వినతి పత్రాన్ని అందజేశారు.భూమితో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు తమది అని అనడమే కాకుండా పోలీసులతో వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని తమ భద్రత కల్పించి న్యాయం చేయాలని వారు కోరారు.ఇన్ని ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న తమకు యాజమాన్యం హక్కులను కల్పించాలని కోరారు.వినతి పత్రాన్ని అందించిన వారిలో తాడోజు శ్రీనివాసాచారి, బొడ్డుపల్లి చిన్న ఇస్తారి, బి.లింగయ్య, బొడ్డుపల్లి శంకర్, సత్తయ్య, రాచకొండ శంకర్, అంతటి సతీష్, తాడోజు నరేంద్ర చారి, కొరివి శంకర్, పరమేశ్వరి, సీతమ్మ, మల్లికార్జున్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంతల జనార్దన్ రెడ్డి ఇటీవల మృతిచెందగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు శనివారం నిర్వహించిన దశదిన కర్మకు హాజరై జనార్దన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, దశదిన కర్మకు రూ.5వేలు నగదును ఆమె ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ వార్డు సభ్యుడు ఏనుగు పద్మారెడ్డి, నాయకులు దేశబోయిన మల్లేష్, అంతటి రాజు, బొంతల నరేందర్ రెడ్డి, నాతి కాటమయ్య, మంకాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# అర్ధాకలితో పంచాయతీ కార్మికులు

*కట్టంగూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు రాక అర్ధాకళితో అలమటిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల వేతనాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు, సిపిఐఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జేఏసీ డిసెంబర్ 27 28 తేదీల్లో టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు విధులు బహిష్కరించి కట్టంగూరు మండలం ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పాల్గొన్న ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులు ఉదయాన్నే నాలుగు గంటలకు లేసి పనిగంటలతో నిమిత్తం లేకుండా రాత్రి వరకు పనిచేస్తూ అత్యధిక శ్రమదోపిడికి గురవుతున్న వర్గం గ్రామపంచాయతీ కార్మికులన్నారు. అలాంటి గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చేదే అతి తక్కువ వేతనం ఈ వేతనం నెలల తరబడి పెండింగ్లో ఉండడం వలన కార్మికులు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాలలో గ్రామ పంచాయతీ కార్మికులు అందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య, మండల అధ్యక్షులు నర్సింగ్ శ్రీను, ఉపాధ్యక్షులు కె.వినోద్, గుడుగుంట్ల వెంకటయ్య, కె. రామలింగయ్య, పల్ల జానయ్య, ఏకుల యాదమ్మ, ముత్తయ్య, బండారు మధు, బెల్లి లింగయ్య, వినోద, రేణుక, అన్నపర్తి గిరి, ఎల్లమ్మ, లక్ష్మి, రాములు, యాదయ్య, పరమేష్, లింగయ్య, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

*కట్టంగూర్,డిసెంబర్ 28, ప్రభాతవార్త*



రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని మండలంలోని పామన్ గుండ్లకు చెందిన నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన కట్టంగూర్ లో విలేకరులతో మాట్లా డుతూ రైతుల సంక్షేమానికి మార్కెట్ కమిటీలు వారధిగా పనిచేసా నన్నారు. రైతుల ప్రయోజనాలను పరి రక్షించడం, వ్యవసాయ వస్తువుల ఉత్పత్తిని పెంచడానికి వారికి ప్రోత్సాహక ధరలు అందేలా పనిచేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా తనను నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేషానికి, కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి లకు, మండల పార్టీ నాయకులకు బండారు కృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

ఆదర్శ పాఠశాల లైబ్రరీ అభివృద్ధి కోసం పది వేలు విరాళం

నల్లగొండ లైన్స్ క్లబ్ అధ్యక్షులు,

సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి






**పెద్ద అడిశర్లపల్లి 28 డిసెంబర్ ప్రభాతవార్త:** నల్లగొండ లైన్స్ క్లబ్ సూర్య హాస్పిటల్ అధినేత డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్పర్సన్ యూత్ ఎంప్లాయిమెంట్ రేపాల మదనమోహన్, డిసిఎస్ సింహాద్రి శివ శంకర్ రావు సహకారంతో పిఏపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువుల సామాగ్రిని పంపిణీ చేశారు, అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయని, విద్యార్థి దశ నుండే పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు, అనంతరం నల్లగొండ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే పాఠాలను విద్యార్థులు క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు, ఆదర్శ పాఠశాల లైబ్రరీ అభివృద్ధి కోసం పదివేల రూపాయలు విరాళముగా డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అందజేశారు, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులను ఉచితంగా అందించడం సంతోషకరమని ఉపాధ్యాయులు అన్నారు, సమావేశం అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు లైన్స్ క్లబ్ దాతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు నర్సిరెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, జినుకల శీను,యం.శ్రీను, హరికృష్ణ,సరిత, విజయ భాస్కర్, మల్లయ్య, కృష్ణయ్య, వాసు, పద్మావతి, సునీత, విజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

*పెద్దవూర, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*



మండలంలోని పులిచర్ల గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో గడ్డంపల్లి రవీందర్ రెడ్డి, గడ్డంపల్లి వినయ్ రెడ్డి సహకారంతో అర్హులైన అభ్యర్థులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. లబ్ధిదారులు వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బొడ్డుపల్లి బుచ్చాలు రూ.56వేలు, గోగు వెంకట్ రెడ్డి రూ.32వేలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మయ్య, ఇంద్రకంటి వెంకట్ రెడ్డి, సత్యం, ముత్యంరెడ్డి, గణేష్, నాగరాజు, అంజి, నరసింహ, వెంకట్ రెడ్డి, కొండల్, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి గద్దపాటి సంతాపం

*కట్టంగూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త*




మన దేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల మాజీ రెఫరండం సర్పంచ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గద్దపాటి దానయ్య తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ తాము ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో రూరల్ డెవలప్మెంట్ జాతీయ సదస్సులో ఢిల్లీలో ఒక రోజు మొత్తం ఆయనతో గడిపామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు జరిగినటు వంటి జాతీయ సదస్సులో మన్మోహన్ సింగ్ గారు ప్రసంగించి నటువంటి సందేశం గ్రామాల అభివృద్ధికి ఎంతో ఊరట ఇస్తుందన్నారు. పల్లెల అభివృద్ధికి పల్లె సీమనే పట్టుకొమ్మలని వాటితోనే దేశ అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. ఆ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు తమతో ప్రధాని మన్మోహన్ సింగ్ గడిపిన జ్ఞాపకాలు మధురమైనవని గద్దపాటి దానయ్య గుర్తు చేశారు. వారి అకాల మరణం దేశానికి భారత ప్రజలకు తీరనిలోటని, దేశంలో ఒక ఒక మంచి మేధావిని కోల్పోయామని గద్దపాటి దానయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## పుస్తకాలు వ్యక్తుల సముదాయాలు

*నార్కట్పల్లి,డిసెంబర్ 28 ప్రభాతవార్త*




ఒక్కో పుట ఒక్కో గ్రంథం, ఒక్కో గ్రంథం ఒక్కో మనిషికి సమానమని తెలంగాణ తెలుగు పరిశోధక మండలి అధ్యక్షులు, రచయిత డా॥నర్రా ప్రవీణ్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ బుక్ ఫెయిర్లో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ సంస్కృతి , జీవ భాష, మనుషుల తత్వం, అస్తిత్వం, ఉద్యమ సందర్భాలు ఇక్కడి రచనల్లో నిక్షిప్తమయ్యాయని అన్నారు.డా॥ఏనుగు నరసింహారెడ్డి వ్రాసిన "కొత్త పలక" పుస్తకం అందుకు ఒక ఉదాహరణ అన్నారు.తెలంగాణ నేల మీద ఉన్న బతుకమ్మ, బోనాలు ఇలా ప్రతి అంశం ఒక పుస్తకంతో సమానమని, వ్యక్తులు, పుస్తకాల సముదాయాలని తెలిపారు.ఎన్టీఆర్ స్టేడియంలో ప్రముఖ రచయిత కాలువ మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవి యాకూబ్, మోతుకూరి నరహరి, భూతం ముత్యాలు, శీలా లోలిత, ఎస్.రఘు, నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, వరకుమార్ గుండెపంగు, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగు పెద్దులుకు నివాళులు అర్పించిన నాయకులు



**నార్కట్పల్లి,డిసెంబర్ 28 ప్రభాతవార్త** మండలంలోని చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన మెరుగు పెద్దులు ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపాన్ని తెలిపారు.శనివారం ఆయన దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి పెద్దులు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సీనియర్ నాయకులు మాజి ప్రజాప్రతినిధులు వడ్డె భూపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు సత్తయ్య, మేరెడ్డి రుద్రారెడ్డి, నడింపల్లి లింగయ్య, తిరుగుడు యాదయ్య, తిరుగుడు మాలింగం, దామర ఉదయ్, దాసరి శివ, శిరాజు, బోడ శంకర్, మట్టిపల్లి రాజు,గోగు సైదులు, మంద దుర్గేష్,కొమ్మనబోయిన పరమేశ్, బొబ్బలి సైదులు,బొబ్బలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ లోనే మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలను కొనసాగించాలి

*బీబీనగర్ డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

బీబీనగర్ లోనే మహిళా ఆర్మీ డిఫెన్స్ డిగ్రీ కళాశాలను కొనసాగించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల శాఖ, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయంలో గురుకులాలను ప్రారంభించి దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. 2016 లో బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో సోషల్ వెల్ఫేర్ మహిళ డిగ్రీ కళాశాల మంజూరు అయిందని, అద్దె భవనంలో ఒక సంవత్సరం పాటు కళాశాలను కొనసాగించారని తెలిపారు. 2017 సంవత్సరంలో ఆర్మీ డిఫెన్స్ కళాశాల మంజూర అయిందని తెలిపారు. కొత్త భవనం లేకపోవడంతో మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో గల ప్రైవేట్ కళాశాలలో ఏడు సంవత్సరాల పాటు ప్రోత్సహించారని చెప్పారు. అనంతరం ఘట్కేసర్ మండల పరిధి ఔషపూర్ కు తరలించారని తెలిపారు. బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ మాట్లాడుతూ ఈ ప్రాంత ఎమ్మెల్యే వైఫల్యం కారణంగానే మహిళా ఆర్మీ డిఫెన్స్ డిగ్రీ కళాశాలను తరలించడం బాధాకరమని అన్నారు. ఆర్మీ డిగ్రీ కళాశాల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని తెలిపారు. విద్యా సంవత్సరం మధ్యలోనే కళాశాలను కాళీ చేయడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. యాదాద్రి జిల్లాకు మంజూరైన డిఫెన్స్ ఆర్మీ కళాశాలకు సొంత భవనాలు నిర్మించి ఇదే జిల్లాలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మండల సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్న మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, నాయకులు కిషోర్ గౌడ్, ఎండి మిట్టు, రాగి జగదీష్, జక్కి నర్సింహ్మా, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ మంచాల ప్రభాకర్, బొడ్డు వెంకటేష్, ధరావత్ రమేష్ నాయక్, బాల్ రెడ్డి, హుస్సేన్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే వైఫల్యం కారణంగా కళాశాలను తరలించారని అనడం బాధాకరం... ఎమ్మెల్యే వైఫల్యం కారణంగానే మహిళ డిఫెన్స్ డిగ్రీ కళాశాలను తరలించారని అనడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో 2016లో కళాశాల మంజూరు అయిందని తెలుపుతున్న బి ఆర్ ఎస్ నాయకులు కళాశాల భవనాలను ఎందుకు నిర్మించలేదు తెలుపాలని అన్నారు. గత ప్రభుత్వ హాయంలోనే అప్పటి కలెక్టర్ భువనగిరి మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో 25 ఎకరాల భూమిని ఎంపిక చేశారని, అప్పటి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థుల పట్ల ప్రేమ లేకపోవడంతోనే నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ నాయకులు అబద్ధాలు మాని అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.




## బిగ్ టీవీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

*బీబీనగర్ డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై అసత్య, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రసారాలు చేసిన బిగ్ టీవీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గత పది సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులను చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రసార మాధ్యమాలలో వచ్చిన కథనాలపై చర్యలు తీసుకోవాలని, అసత్య ఆరోపణలు చేయవద్దని ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ లు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి, బీబీనగర్ మండలం సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, మాజీ సర్పంచ్ గగేళ్లపల్లి పురుషోత్తం రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, మండల నాయకులు ఎండి మిట్టు, మునుకుంట్ల సత్యనారాయణ, మంచాల ప్రభాకర్, జక్కి నర్సింహ్మా, సద్దాం హుస్సేన్, ఎండి మున్న, బసవయ్య, రామ్ కుమార్, బొడ్డు వెంకటేష్, ధరావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రగ్బీ పోటీలకు వెల్లంకి పాఠశాల విద్యార్థిని ఎంపి

*రామన్నపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు రామన్నపేట మండలంలోని వెల్లంకి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుని రిబ్కా ఎంపికయింది. ఈనెల 30 నుండి 5 వరకు బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జరిగే అండర్ 14 జాతీయ రగ్బీ పోటీలో పాల్గొనే రాష్ట్ర జట్టులో గుని రిబ్కా పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.సురేందర్ రెడ్డి తెలిపారు. ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు ఎ.సత్తిరెడ్డి, సిహెచ్.యాదగిరి, ఎస్.పారిజాత, కే.హేమలత, కే.నర్మద, డి.ఉమా మహేశ్వరి, కే.స్వప్న, ఎ.రేణుక విద్యార్థిని రెబ్కాను అభినందించారు. విద్యార్థులకు ఆటలలో ఆసక్తిని పెంచుతూ జిల్లా రాష్ట్ర జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్ అంబటి రేణుకను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.




## చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### రాష్ట్ర అధ్యక్షులు పాసికంటి లక్ష్మీనరసయ్య

*భువనగిరి రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి బిక్షపతి ఆధ్వర్యంలో శనివారం అర్బన్ కాలనీలోని పద్మశాలి సంఘంలో చేనేత కార్మిక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాసికంటి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలలో అర్హులైన చేనేత కార్మికులకు సభ్యత్వం కల్పించాలని , త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, చేనేత భీమా వయోపరిమితి లేకుండా కార్మికులందరికీ 40 సబ్సిడీని యధావిధిగా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు స్టాండ్ మగ్గాలు అర్హులైన వారందరికీ అందించాలని, వర్క్ షెడ్లను అర్హులైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, రంగు రసాయనాలు వాడే కార్మికుల కోసం రెండు లక్షల చేనేత ఆరోగ్య భీమా కార్డు అందించాలని, కార్మికుల న్యాయపరమైన డిమాండ్లన్నింటినీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో చేనేత జిల్లా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జల్లి రాములు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అమృతం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బడుగు శంకర్, గౌరవ అధ్యక్షులు బడుగు నరసింహా, అంబాటి యాదగిరి, వేషాల అశోక్ మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.







## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

*రామన్నపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు శనివారం స్థానిక సుభాష్ సెంటర్ లో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, ఆముద లక్ష్మణ్, మీర్జా అస్లాంబేగ్, గురుకు శివ, కొమ్ము శేఖర్, పున్న అమరేందర్, మహమ్మద్ జానీ, మొహమ్మద్ రిజ్వాన్, లవణం సాయి, మీర్జా ఇనయతుల్లా బేగ్, గంగాపురం శంకర్, బాలగోని సత్తయ్య, పల్లపు రవి, శ్రీధర్, పాల్గొన్నారు.



## నీలం బాబురావు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*వలిగొండ డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ భర్త నీలం బాబూరావు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని గొప్ప రాజు పల్లి గ్రామానికి చెందిన బాబురావు అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఎమ్మెల్యే కుంభం అతని పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పైల్వాన్ పురం గ్రామానికి చెందిన బండారి శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందగా అతని పార్థివదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా మండలంలోని నెమలి కాలువ గ్రామానికి చెందిన వంగాల నరసమ్మ మృతి చెందగా ఆమె పార్థీవ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల.కిష్టయ్య, డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంతరెడ్డి, నూతి రమేష్, బత్తిని సహదేవ్, కొండూరు సాయి, కాసుల.వెంకన్న,బెలీదే నాగేశ్వర్,మార్కెట్ చైర్మన్ బీమా నాయక్,బాతురాజు బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*వలిగొండ డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

మండలంలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన బండారి శ్రీరాములు అనారోగ్యంతో మృతిచెందగా అదే గ్రామానికి చెందిన ఎలిమినేట్ జంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు శనివారం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి అదే చేశారు

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన వైభవంగా గోవింద నామ స్మరణ భజనలు

*మేళ్లచెరువు డిసెంబర్ 28 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిరంతర గోవింద నామస్మరణ భజనలు, వ స్త్రాలంకరణ సేవ, 13వ తిరుప్పావై పాశుర పఠనములు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, భజన కోలాటములు అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీ ళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగ భట్టరాచారు ్యలు,



తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తు ల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సిం హాచారు ్యలు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకట నారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని పట్టణంలోని 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్డుకు చెందిన పుట్టల సంధ్యకు స్థానిక కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)సహకారంతో పేదలకు అన్ని విధాల అండగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తామన్నారు.

## ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*




రాష్ట్రంలో వివిధ ప్రభుత్వరంగ సంస్థల్లో పని చేస్తున్న ఔట్ సోరి ్స ంగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. శనివారం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రి ఎదుట ఆస్పత్రిలో పని చేస్తున్న ఔట్ సోరి ్స ంగ్ ఉద్యోగులతోకలిసి కరప త్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో పని చేస్తున్న 90 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస ్యలు పరిష్కరించడంతోపాటు పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేత నాలు పెంచాలని కోరారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల పదవి కోల్పోవడం జరిగిందని, ఎంతో మంది కార్మికు లు, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఏడాది గడిచినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. వెంటనే ప్రభుత్వం తక్కువ వేతనాలతో పని చేస్తున్న ఉద్యోగుల సమస ్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏరియా ఆస్ప త్రి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నర్సింహారావు, జ్యోతి, రవి తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

### -జిల్లా కాంగ్రెస్ నాయకులు బొప్పని నగేష్

*మిర్యాలగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌కు శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పిస్తూ చట్ట సభలకుపంపాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు బొప్పని నగేష్ అన్నారు. శనివారం స్థానికంగా అయ ఎన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడిగా, దశాబ్ధకాలం పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నల్లగొండ జిల్లా ప్రజలకు సుపరిచితుడైన శంకర్‌నాయక్‌కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కొరకు అహర్నిశలు శ్రమించి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి పదవులు అశించకుండా పార్టీ పటిష్టత కొరకు పనిచేస్తున్న అయనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సముచితమైన స్థానంకల్పించాలన్నారు.

## ఆటో డ్రైవర్లు లైసెన్స్‌లు కలిగి ఉండాలి

### - రహదారి నిబంధనలు పాటించి పోలీస్ శాఖకు సహకరించాలి

### - బిఆర్‌ఎస్ కెవి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మినీ ట్రాన్స్‌పోర్ట్ ట్రాలీ ఆటో డ్రైవర్లు అందరు విధిగా లైసెన్ ్స కలిగి ఉండటంతోపాటు పోలీసులు సూచించిన రహదారి నిబంధనలు పాటించాలని బిఆర్‌ఎస్ కెవి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదుట నిర్వహించిన ట్రాలీ ఆటోల డ్రైవర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హుజూర్‌నగర్ పోలీస్‌శాఖ ఆటోల గుర్తింపుకు ఇచ్చిన స్టిక్కర్లను విధిగా ఆటోలపై అతికించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద బీమా వర్తించే విధంగా అందరు అన్ని రకాల లైసెన్స్, ఇనూ ్సరెన్ ్స సౌకర్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్, నాయకులు వీరమల్లు, ఎస్‌కె.గౌస్, మంగయ్య, దగ్గుల నరేష్‌రెడ్డి, పలువురు ట్రాలీ ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ అభినందనీయం

*మిర్యాలగూడ, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా కనగల్లు గ్రామానికి చెందిన శివలీల ఫౌండేషన్ అధ్వర్యంలో పేదలను అదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ అర్గనైజర్ హమీద్‌షేక్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు కుటుంబాలకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ న్యూ కంబాల శివలీలఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాని, రాజేందర్, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు.

*రాజాపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఐరేని నవీన్ కుమార్ కు శాలువా, పుష్పగుచ్చము, పూలమాలలతో సత్కరించి జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు చెప్పారు. ప్రజలకు, పార్టీకి మరిన్ని సేవలందిస్తూ ఉన్నత పదవులు పొందాలని పలువురు కాంక్షించారు. ఈ సందర్భంగా ఐరేని నవీన్ కుమార్ చేత కేక్ కట్ చేయించారు. ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజుగౌడ్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నమిల కేదారి గౌడ్, కళ్లెం పాండుగౌడ్, నమిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, రమేష్, తదితరులు ఉన్నారు.



## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

*రాజాపేట డిసెంబర్ 28 ప్రభాతవార్త*

గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజాపేట లో ఇటీవల మరణించిన బిర్రు లత కుటుంబానికి శనివారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అంద జేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బిర్రు శ్రీనివాస్ బిర్రు రాధా కిషన్ బిర్రు శ్రీను మేడిశెట్టి సురేష్ సున్నం బట్టి రాజు గౌటే అచ్చాలు రాజయ్య జమాల్పూర్ రంగి కర్రె కనకయ్య వరిమడ్ల కనకయ్య గౌటే ప్రశాంత్ కోయ అమరేందర్ గౌటే కృష్ణ ఎనబోయిన వెంకటేష్ దోమల ఆంజనేయులు గౌటే భాస్కర్ గౌటే అరుణ్ దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు క్వింటాల్ బియ్యం అందజేసిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి

*రాజపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

రాజాపేట గ్రామంలో మరణించిన గోల్లెన బిక్షపతి, బిర్రు లలితమ్మ ల కుటుంబబాలకు స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కిలోల చొప్పున క్వింటాల్ బియ్యం శనివారం రెండు కుటుంబాల వారికి అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రవ ంలో మిత్రులు నవీన్ లవన్ శ్రీను మురళి అవినాష రమేష్ గౌడ్



మహేష్ నాని కరుణాకర భాను నవీన్ సాయి రవీందర్ రామంజి స్వామి నరసింహు లు నాగరాజు ప్రశాంత్ రవి సోములు పెద్ద రాములు కనకయ్య గణేష కర్ణాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల ర్యాలీ

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

విద్యాశాఖ లోని సమగ్ర శిక్ష విభాగం నందు విధులు నిర్వహిస్తున్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండు నుండి కొత్త బస్టాండు వరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెఏసి జిల్లా అధ్యక్షులు రాంపంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు విద్యాశాఖ లో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని విధులు నిర్వహిస్తున్నారని, తమ కుటుంబాల పోషణ కష్టంగా మారిందని అన్నారు. కెజివిబి లలో మరియు ప్రభుత్వ పాఠశాలల యందు తాము భోధన మరియు భోధనేతర విభాగాలలో పనిచేస్తున్నామని చెప్పారు. అనేక సంవత్సరాల నుండి తాము అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో




ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా తమను రెగ్యులర్ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కె సయ్యద్, ఎస్ వొ లు శ్రీనివాస్, తేజస్వి, సునీతరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

.నూతనకల్.. డిసెంబర్ 28 ప్రభాతవార్త.

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని,దేశ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి,దరిపెల్లి వీరన్న,భానాల సుదర్శన్ రెడ్డి,,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, గ్రామ శాఖ అధ్యక్షులు



బొడ్డుపల్లి అంజయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోల్క సైదులు యాదవ్, సేవాదళ్ మండల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పుల పాపయ్య, చురకంటి చంద్రారెడ్డి,అబ్బాస్ అలీ, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,ఏలేటి నారాయణరెడ్డి,మడ్డి లింగయ్య గౌడ్,సామ ఉపేందర్,యువజన కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి అశోక్,కందుకూరి శ్రీకాంత్, సానబోయిన శంకర్,దండుగుల రవి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిల్లు అందజేత

నూతనకల్.. డిసెంబర్ 28 ప్రభాతవార్త.

. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీలకు రోటరీ క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో 60 సైకిళ్లను శనివారం అందజేశారు.మండల విద్యాధికారి రాములు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ శ్రీరామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద విద్యార్థులకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో మూడున్నర లక్షల విలువ చేసే సైకిల్లను అందజేసినట్లు వారు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలని విద్యార్థులను కోరారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా చేయూతనిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం చురకంటి పవన్ రెడ్డి మాట్లాడుతూ నేను ఇదే



పాఠశాలలో చదవానని గతంలో ఈ పాఠశాల అభివృద్ధికి కృషి చేశానని తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.నిరుపేద విద్యార్థులకు చేయూతనిస్తూ ఆదుకోవడం అభినందనీయమని ఎంఈఓ రాముల నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,రోటరీ క్లబ్ చైర్మన్ బాలకోటిరెడ్డి,బూరెడ్డి సంజీవ్ రెడ్డి, రోటరీ క్లబ్ గవర్నర్స్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఏ ఏ పి సి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

అధికారి కోటాచలం

డిసెంబర్ 28 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం శనివారంప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని హాజరు పట్టికను (రిజిస్టరు)తనిఖీ చేసి విధులకు హాజరు కానటువంటి సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు ఉద్యోగులు సమయపాలన పాటించాలని హెచ్చరించారు. వివిధ రకాల రికార్డ్స్ లు రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన చికిత్సల ను అందించాలని సాధారణ కాన్పులను ప్రోత్సహించి అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బంది ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు. చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రతను సక్రమంగా నిర్వహించవలసింది గా సూచించారు. ఆయన వెంట వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామిల్

తుంగతుర్తి.డిసెంబర్.28. ప్రభాతవార్త

మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన సంకినేని చిలకమ్మ గారు ఇటీవల మరణించడంతో శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ తూర్పు గూడెం మాజీ ఉపసర్పంచ్ గుండ గాని మహేందర్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు దాయం ఝాన్సీ రెడ్డి. దాసరి శ్రీను. తొట్ల శ్రీను. తదితరులు పాల్గొన్నారు

## నేడువిద్యుత్ సరఫరాలో అంతరాయం

తుంగతుర్తి.డిసెంబర్.28 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలుగు పెల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగు పెల్లి సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ పెంచుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5.గంటల వరకు విద్యుత్ ఉండదని రైతులు వినియోగదారులు సహకరించాలని కోరారు




## జిల్లా అధ్యక్షుడిగా పులుసు వెంకన్న

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

సర్వాయి పాపన్నగౌడ్ గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా నాగారం మండలం పస్తాల గ్రామానికి ఎందిన పులుసు వెంకన్నగౌడ్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్ లు శనివారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్నగౌడ్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో గౌడ కులస్తులకు జరుగుతున్న అన్యాయాలపై, హక్కులపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పరుశరాములు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లూరి సత్తన్నగౌడ్, రాష్ట్ర కార్యదర్శి రాజారాంగౌడ్, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, సంధ్య, నల్లగొండ జిల్లా అధ్యక్షులు జంగం రవిందర్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్, కవి, గాయకుడు గిలకత్తుల రమేష్ గౌడ్లకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

..నూతనకల్.. డిసెంబర్ 28 ప్రభాతవార్త.

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి పొందడానికి అర్హత పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందజేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఊరు నుండి బ్రతుకుతెరువు కొరకు పట్టణ ప్రాంతాలకు వెళ్లి నివసిస్తున్న ప్రజలంతా తమ గ్రామాలకు వచ్చి సర్వేలో తమ పేర్లను నమోదు చేసుకుని లబ్ధి పొందడానికి అర్హత పొందాలని కోరారు.ఈ ఆదివారం వరకే అవకాశం ఉన్నందున ప్రజలందరూ త్వరితగతిన ఊర్లకు వచ్చి సర్వే అధికారులకు సహకరించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధికి అర్హత పొందాలని సూచించారు



## తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బస్ డిపో ఏర్పాటు చేయాలి

**కోతి రాములు.. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్.**

తుంగతుర్తి డిసెంబర్ 28 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ కోతి రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అత్యంత వెనుకబడ్డ తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేసినట్లయితే అన్ని మండలాలకు అనువుగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయడం వల్ల నూతన కళ్ళు. మద్దిరాల. నాగారం. అర్వపల్లి. తిరుమలగిరి మండలాల గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగ ఉంటుందన్నారు. ఆర్టీసీ అధికారులు మాత్రం బస్ డిపో ఏర్పాటు కోసం మోత్కూరు తిరుమలగిరి మండలాలలో ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని అట్టి ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని కోరారు. గతంలో తుంగతుర్తి నుండి వయా గొట్టిపర్తి మీదుగా హనుమకొండ తో పాటు హైదరాబాద్కు బస్సులు ఉండేవని అన్నారు. ఆర్టీసీ అధికారులు అట్టి బస్సులను రద్దు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి రద్దయిన బస్సులను పునరుద్ధరించి సూర్యాపేట గొట్టిపర్తి తొర్రూర్ మీదుగా హనుమకొండకు బస్సు సర్వీస్ లు నడపాలని గొట్టి పర్తి మీదుగా హైదరాబాద్ కు బస్సులు నడపాలని కోరారు. ఈ విషయంపై ఆర్టీసీ ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు

## గైర్హాజరు అధికారులపై చర్య తీసుకోవాలి

రాజపేట, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):

సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాలలో తనిఖీలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి జినుకుల శ్యాంసుందర్ తెలిపారు. శనివారం రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జి నుకుల శ్యాంసుందర్ మండల స్థాయి సమీక్ష సమావేశం మండల అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల సమీక్ష నిర్వహించి గ్రామాలలో పారిశుద్ధం మంచినీరు విషయాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో పి ఆర్ ఏ ఈ ఆర్డబ్ల్యూ ఏఈ ఆర్ అండ్ బి ఏ ఈ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వివిధ శాఖలపై వివరంగా చర్చించి సమావేశమునకు హాజరుకాని అధికారులపై చర్య తీసుకోవాలని ఎంపీడీవో ని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. అనంతరం విద్యుత్ శాఖ ట్రాన్స్ఫార్మర్లకు బుషస్ క్లీన్ చేయాలని సూచించారు విద్యుత్



పరమైనటువంటి విషయాలపై చర్చించారు. అంగన్వాడి సూపర్వైజర్లకు సూచనలు ఇచ్చరు. ఈ సమావేశం మండల ములోని అన్ని గ్రామాలలో ప్రతి శాఖ వారి బాధ్యత నిర్వహించాలని సమీక్షించారు. ఆరోగ్యశాఖ పై చర్చించి హాస్టల్ స్కూల్స్ లో రెగ్యులర్గా చెక్ అప్ చేయాలని కోరారు. ఈజీఎస్పై శాఖపై సమీక్షించి సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి తోటి మండల ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్, తహసిల్దార్ దామోదర్ పాల్గొన్నారు




## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

తుర్కపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త)



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్, కాలేజ్ కు చెందిన విద్యార్థులు కబడ్డీలో ఆకుల పూజ, ఎయ్యాముల అంజలి, దాసారం రాధిక ,బాణావత్ నితిన్ లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 28,29,30వ తేదీల్లో మహబూబ్నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. మోడల్ స్కూల్ కు చెందిన లెక్కల మనస్విని, కుకుట్ల సిరి చందన లు ఈనెల 29 ,30,31, జనవరి 1,2 తేదీల్లో వరంగల్లో జరుగు కోకో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు . స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ శోభారాణి, అధ్యాపక బృందం అభినందించారు

## యాదగిరీషుని సేవలో అడిషనల్ డీజీపీ

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం రాష్ట్ర అడిషనల్ డీజీపీ వీ.వీ.శ్రీనివాసరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను గావించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని ముఖ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఈవో శ్రీస్వామివారి ప్రసాదం, మెమోంటోను బహూకరించారు.

## జాతీయ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ లబ్ధిదారులను గుర్తించాలి

హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 28, (ప్రభాతవార్త :



జాతీయ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ లబ్ధిదారులను గుర్తించాలని సూర్యాపేట జిల్లాపరిషత్ సిఈవో వి. వి అప్పారావు అధికారులకు సూచించారు. శనివారం హుజూర్ నగర్ మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులు పై నియోజకవర్గంలోని అన్నీ మండలాల ఉపాధిహామీ పథకం అధికారులతో డిపివో నారాయణ రెడ్డి , డిస్టిక్ కో ఆర్డినేటర్ లతో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని చెప్పారు.ఉపాధి హామీ పథకానికి పశువుల షెడ్లు , అజోల్లా సాగు , నాడెప్ కంపోస్ట్ ఎరువులు తయారీ యూనిట్ లు పెట్టుకొనేందుకు ఆసక్తి ఉన్న వ్యవసాయ లబ్ధిదారులను గుర్తించాలని వారిలో ఎంపిక చేసి వివరాలు ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మొక్కలు పెంచటానికి నర్సరీ బెడ్ లు తయారు చేయాలని వాటిలో ప్రజలకు ఉపయోగపడే ఉద్యానవన మొక్కలను ఎక్కువగా పెంచాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవోలు లావణ్య ,శ్రీనివాస్ ,సోమసుందర్ రెడ్డి ,జి లక్ష్మి , సరోజా ,భూపాల్ రెడ్డి , ఎంపీవో , ఏపీవో , ఈసీలు,టిఏ లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

మోటకొండూర్ (ప్రభాతవార్త డిసెంబర్



28మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఇటీవల మృతి చెందిన రంగు నరసింహ, రామల్ల నరసయ్య, కోట్ల రామ చందర్, అనంతరం ఇటీవల హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రేగొండ రాంబాబు కుటుంబాలను శనివారం మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాయిని రాంచెంద్ర రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు,మండల జనరల్ సెక్రెటరీ ఎర్ర మల్లేష్,బబ్బురి సత్యనారాయణ, కాసుల లవన్ రెడ్డి, ఎగమాటి అంజిరెడ్డి, వేణు రెడ్డి,శిగ శ్రీనాథ్,గొర్ల రాజు, కొల కృష్ణ,గంగారావు ఆగయ్య,సామ రవీందర్ రెడ్డి ,బండి సాయికుమార్, సాయి రెడ్డి కరుణాకర్ రెడ్డి,రామల్ల రాంచెందర్,క్యాసాగాళ్ల ఆంజనేయులు, కోట్ల నర్సయ్య,శాతం నర్సయ్య,రామల్ల అజయ్,కొల భద్రి, హరిచంద్ర రెడ్డి,శాతం రామ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల ప్రదర్శనకు నూతన కమిటీ ఎన్నిక

చింతలపాలెం ( ప్రభాత వార్త ) డిసెంబర్ 28 :



ఫిబ్రవరి మూడో తారీకు హైదరాబాదు నగరంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల ప్రదర్శన కార్యక్రమం పై మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సూర్యాపేట జిల్లా కళాకారుల ఇంచార్జ్ కోట వీరస్వామి పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు డప్పు కళాకారుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చిలక ఏసును, ఉపాధ్యక్షులు గొల్లపూడి యోహాన్, అధికార ప్రతినిధిగా పెదపంగు శ్రీను,,కార్యదర్శి చెడపొంగు మరియదాసు, మహిళ మండల అధ్యక్షురాలుగా పోయిల తేరోజమ్మ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కణితి ప్రశాంత్ , ఎమ్మార్పీఎస్ నాయకులు చింతరాల బాలచంద్రుడు,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రమేష్ మాదిగ, పెదపంగు శ్రీనివాస్, ఆరోను, ప్రకాష్, కటికల విజయ. రామారావు ,అమరారపు కోటి ,కృష్ణ,పాల్గొన్నారు.

## జిల్లాలో యూరియా ఎరువులకు కొరత లేదు తొందరపడి బ్లాక్ మార్కెట్ లో ఎరువులు కొని నిలవ చేయవద్దు

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్28, (ప్రభాతవార్త:

జిల్లా లో ప్రస్తుత రబీసీజన్ డిమాండ్కు సరిపడా యూరియా ఎరువుల నిలవలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. అమరవరం పిఏసిఎస్ లో "యూరియా కోసం రైతుల నిరీక్షణ" శీర్షిక తో ప్రభాతవార్త లో శుక్రవారం కథనం ప్రచురితమైంది. దీంతో ఏడిఏ రవి నాయక్ , ఏవో స్వర్ణ లతో కలిసి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఉన్నట్లు కొనసాగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. జిల్లా లో 4.78 లక్షల ఎకరాల్లో వరిసాగు అవుతున్నట్లు అంచనా వేసినట్లు చెప్పారు. అందుకు 40 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉన్నదని ప్రస్తుతం 20 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉన్నదని తెలిపారు. సన్న , లద్దు యూరియాల్లో ఒకే రకమైన పోషకాలు ఉంటాయని రైతులు అందుబాటులో ఉన్న దానిని ఉపయోగించుకోవాలని సూచించారు . సొసైటీల్లో నానో యూరియా డి ఏ పి ల ను కూడా సరిపడా నిల్వలు ఉంచినట్లు తెలిపారు . అదికాక అత్యవసర పరిస్థితుల్లో రైతులకు పంపిణీ చేయటానికి మరో 8 మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం చేసినట్లు చెప్పారు . రైతులు తొందరపడి బ్లాక్ మార్కెట్ లో కొనుక్కోవలిసిన అవసరం లేదని పేర్కొన్నారు. యూరియా అవసరం ఎక్కువగా ఉన్నచోట అందుబాటులో ఉన్న నిల్వలనుండి అలాగే మిరియాలగూడ రైల్వే యార్డు నుండి ఆయా ప్రాంతాలకు వేగంగా చేరవేసేస్తున్నట్లు చెప్పారు. తనికీల్లో వీరి వెంట పిఏసిఎస్ చైర్మన్ అన్నెం శౌరిరెడ్డి , సొసైటీ సెక్రటరీ అమరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ధనుర్మాస వేడుకల్లో పాల్గొన్న లోకపాండు దేవిక దంపతులు

రాజపేట, డిసెంబర్ 28 (ప్రభాతవార్త

శ్రీలక్ష్మిగోదాసమేత శ్రీ రంగనాయక స్వామి దేవాలయం ఆలేరు లో ప్రతినిత్యం ధనుర్మాసం వ్రతంవైభవంగా జరుగుతుండగా శనివారం రఘునాథపురం గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త దాత లోక పాండు దేవిక దంపతులు పాల్గొన్నారు. అందులో భాగంగా విశేషమైన పాశురం రోజున కావలసిన గాజుల బిందలు ప్రసాదం కప్పులు అందజేశారు. కుడారై పాయసం కు ధన రూపేనా సహాయం చేసారు. కుటుంబానికి శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ రంగనాయక స్వామి ఆశీస్సులు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు నిండుగా ఉండాలని పుణ్య దంపతులను ఆలయం ప్రధాన ఆచార్యులు శేషగిరి వరదరాజు .వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో లోక పాండు దేవిక కుటుంబం ట్రస్ట్ మెంబర్ గా చేరారు . చైర్మన్ గోపాల్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు అందరు లోక పాండు దేవిక లను స్వామివారి శేష వస్త్రం స్వామి వారి ఫోటో తో సన్మానం చేసారు.

## మృతుని కుటుంబానికి రేగు సిద్దులు బియ్యం పంపిణీ..

రాజపేట, డిసెంబర్ 28 (ప్రభాతవార్త.

రాజాపేట మండల కేంద్రం బంటు గూడెం కాలనీకి చెందిన గొల్లెన బిక్షపతి ఇటీవల వ ఎరణించగా శనివారం ఆ కుటు ంబానికి రేగు సిద్దులు 50 కిలోల బియ్యం అందజేసి పరామర్ ించారు. ఈ కార్యక్రమంలో గొల్లన రవి, కర్రే కనకయ్య, స్వామి, కర్ణాకర్, నర్సి ంలు ,శేఖర్ , సురేష్ ,నరసయ్య, ఐలయ్య, సోములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. రేగు సిద్దులు చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల రాజాపేట పట్టణ ప్రజలు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## రైస్ మిల్ కార్మికులకు 8 గంటల పని విధానం అమలు చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

:రైస్ మిల్ లో పనిచేసే దినసరి కా కూలీ కార్మికులకి 8 గంటల పని విధానం అమలు చేయాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. శనివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహా రావు కి దిన కూలీల డిమాండ్ రెండవ నోటీస్ ఇచ్చి అనంతరం ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు లో పనిచేసే కార్మికులకు రోజుకూలితో పాటు అలవెన్సు లు ఉద్యోగ భద్రత కల్పించా లన్నారు. రైస్ మిల్లు లో పని చేస్తున్న మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించా లని కోరారు. ఈ కార్యక్ర మంలో టిఎన్ టీ యు సి అను బంధ రైస్ మిల్ దినసరి కూలీల అధ్యక్ష కార్యదర్శులు సాముల కోటమ్మ, అమరవరపు స్వరూప, మున్ని, సుజాత ఫాతిమా, వీర మ్మ, తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతిని ప్రైవేట్ టీచర్స్‌డే గా ప్రకటించాలి

**ప్రైవేటు పాఠశాల, కళాశాల ల ప్రైవేట్ టీచర్స్ కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి**

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 28, ప్రభాత వార్త : సావిత్రిబాయి పూలే జయంతిని ప్రైవేట్ టీచర్స్ డే గా ప్రకటించా లని టి పి టి యల్ ఫ్ జిల్లా కన్వీ నర్ జె నరసింహారావు అన్నారు. జనవరి 2 ( 2025 ) న సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఉపాధ్యా యుల సన్మాన సభ పోస్టర్,కరపత్రాలను హుజూర్ నగర్ పట్టణంలోని గ్రీన్ వుడ్, చైతన్య పాఠశాల, ఎం డి ఆర్, శ్రీ చైతన్య పాఠశాల ల్లో ప్రిన్సిపాల్స్ తో కలిసి ఆవిష్క రించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలు కళాశాలల్లో పనిచే స్తున్న ఉపాధ్యా యుని ఉపాధ్యా యుల కొరకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి, ప్రైవేటు పాఠ శాల, కళాశాల ఉపాధ్యాయు లందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలల్లో ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ప్రైవేట్ పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి గౌరవ సన్మానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సన్మాన సభ జనవరి 2 న ( 2025) సూర్యాపేట జిల్లా కేంద్రం లోని యుటిఎఫ్ కార్యాలయం లో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమం లో ప్రవేట్ పాఠ శాల ల ప్రిన్సిపాల్స్ తుమ్మ మ్మరెడ్డి, సారెడ్డి ప్రతాపరెడ్డి, పోసాని వెంకటరమణారావు ప్రేమ్ సాగర్, బత్తిని శ్రీనివాస్ కళ్యాణి, శ్వేత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

తెలంగాణా రాష్ట్రంలో ఇల్లు లేని పేదలకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ రాజ్యంలో తమకు లబ్ది చేకూరుతుందని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని చెప్పారు. లబ్దిదారుల సర్వే గ్రామపంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ లో జరగాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా అనుభవం లేని వారితో సర్వే చేయిస్తున్నారని ఆరోపించారు . పారదర్శకంగా సర్వే చేయించి ఇండ్లులేని పేదలందరికి ఇల్లులు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామశాఖ కార్యదర్శి నెట్టి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యుడు చింతకుంట్ల సైదయ్య, సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు చింతకుంట్ల వీరయ్య, పబ్బతి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో వైభవంగా ధనుర్మాస పూజలు

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 28, ప్రభాత వార్త*

: హుజూర్ నగర్ పట్టణం లోని టీచర్స్ కాలనీలో వెంచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస పూజ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శనివారం ప్రాత కాలంలో మహిళలు శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజలు చేసారు.తిరుప్పావై సేవాకాలాన్ని శ్రద్ధగా గానం చేశారు. అర్చకులు శ్రీకృష్ణ, గోదా దేవి ఉత్సవ మూర్తులను పూలు, తులసి మాలతో వైభవంగా అలంకరించారు. అలాగే సాయంకాలం దేవాలయంలో విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేసి, మహిళలే బోయిలుగా పల్లకి సేవ చేస్తూ దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ కావించారు. టిటిడి ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారి సారధ్యంలో శ్రీమాన్ ముదుంబై దామోదరా చార్యులు నేటి పాశురం పై వీనుల విందుగా ప్రవచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి, అర్చకులు పురుషోత్త మ శర్మ మహిళలు చంద్రకళ, భవాని, శ్రీలత అప్పారావు, జానకి, జ్యోతి, దుర్గా, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు...



## రామకృష్ణ ఆశయాలు సాధించాలి

*గరిడేపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

బిసి ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు అహర్నిశలు శ్రమించిన స్వర్గీయ లింగన్న బోయిన రామకృష్ణ ఆశయాలు సాధించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో జరిగిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో 56 ఉన్న బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. బీసీలే కాకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలను కలుపుకొని పోవడం ద్వారా రాజ్యాధికారం సాధించడం సులభం అవుతుంది అన్నారు. 2028 లో జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీసీ వ్యక్తిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకునే దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం ఇవ్వాల్సిందేనని బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ డిమాండ్ చేయటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బి ఆర్ ఎస్ అధికారంలో ఉండి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వమేనని ఈ విషయాన్ని బీసీలు ఎవరు మర్చిపోలేదని అన్నారు కెసిఆర్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో ఎప్పుడు కూడా జ్యోతిరావు పూలే దంపతులకు కనీసం పూలమాల కూడా వేయని నాయకులు ఈరోజు బీసీలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మొదట రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా మహాసభ ప్రధాన కార్యదర్శి యామిని వీరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జిలకర శ్రీను, బిసి హక్కుల సాధన సమితి నాయకులు జొన్నలగడ్డ రామ నర్సు, నేరేడుచర్ల లైన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, ఈసారి నాగయ్య, పూల బోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

## నేడు శ్రీ కోదండ రామాలయంలో లక్ష్మి సుదర్శన యాగం

*నేరేడుచర్ల డిసెంబర్ 28ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాసం మాస శివరాత్రి సందర్భంగా ఈనెల 29న ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రత్యేక అభిషేకము, ఉదయం 9 గంటలకు లక్ష్మీ సుదర్శన యాగం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శనివారం తెలిపారు, వేద పండితులు మొలుగు శ్రీనివా సచార్యుల బృందం చే వేదమంత్రాలతో నిర్వహించే లక్ష్మీ సుదర్శన యాగంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరారు



## వృత్తి విద్యార్థులకు పి వి సి పరిశ్రమపై అవగాహ

*నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త..*



నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్య విద్యార్థులు శనివారం ఓజేటీలో భాగంగా నైపుణ్య అవగాహన ని పెంపొందించుకోవడం కోసం సూర్యాపేటలో ని సుధాకర్ పివిసి ఇండ్స్ట్రీని సందర్శించారు, పివిసి పరిశ్రమ నిర్వాణ ఉత్పత్తి విధానాన్ని పరిశీలించి అవగాహన కల్పించుకున్నారుఈ కార్యక్రమంలో నేరేడుచర్ల కళాశాల లెక్చరర్లు. కె. శ్రీనివాసు,సిహెచ్ వెంకన్నలు పాల్గొన్నారు

## 30 న నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి



*నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త..*

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే రాజీనామా చేసి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జిల్లా. మండల. గ్రామాలలో వామపక్ష పార్టీల పిలుపుమేరకు నిర్వహించే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కోదాడ హుజూర్నగర్ సంయుక్త కార్యదర్శి వాసపల్లయ్య కోరారు. నేరేడుచర్ల లో శనివారం జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, రైతు సంఘం జిల్లానాయకులు అంబటి బిక్షం, సైదులు, రజాక్, విజయ్, హుజూర్ నగర్ నియోజకవర్గ మహిళా సంఘం నాయకురాలు సిహెచ్. లక్ష్మి పావని,శ్యామల, సత్తెమ్మ, మాలాంబి నాగేంద్ర సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం బోరెం ప్రకాష్‌రెడ్డి-స్రవంతి, ఆరోగ్యరెడ్డి, అన్విత్‌రెడ్డి, కొమిరెల్లి శంకర్‌రెడ్డి జయమ్మ, డా॥కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి-ప్రమీల దంపతులు సంయుక్తంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తుర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, కుంటల శశికాంత్, పల్సం రాజేష్, గుండెబోయిన అంజయ్య, పాశం కృష్ణ, గంట



నాగరాజు, పాశం సాయికిరణ్, కొలికిపోగు కిరణ్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, టి.వెంకటేశం, ప్రసాదం అనిల్‌చ చెరుకుపల్లి వేణుమాధవ్, కౌశిక్‌రెడ్డి, రాంచరణ్, గోపిచంద్ తదితరులున్నారు.

# తంగడపల్లి పిహెచ్‌సి భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి

*చౌటుప్పల్, డిసెంబర్, 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన తంగడపల్లి పిహెచ్‌సి భవనాన్ని వెంటనే పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువరు నాయకులు మాట్లాడుతూ గత, ప్రస్తుత పాలకులు పిహెచ్‌సిని పట్టించుకోవడం లేదని, వెంటనే అందుకు అవసరమైన చర్యలు తీసుకుని



పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, మున్సిపాలిటీకి చెందిన పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బాలక్రిష్ణ గురుస్వామిని పరమార్శించిన బిజెపి నాయకులు

*చౌటుప్పల్, డిసెంబర్, 28 ప్రభాతవార్త*

గోరక్షణకై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తూ చౌటుప్పల్‌కు వచ్చిన బాలక్రిష్ణ గురుస్వామి అస్వస్తతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలక్రిష్ణ గురుస్వామిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి శనివారం పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవును కాపాడుకున్నప్పుడే భూసారం, పరా వ్యవరణము, ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఈ కార3్యక్రమంలో బిజెపి నాయకులు



గుజ్జుల సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, భిక్షం, గోవర్ధన్‌రెడ్డి, మల్లేశం, యాదయ్య, జంగయ్య, వెంకటేశం, భాస్కర్, వంశీ, వెంకటేశం, రాజశేఖర్ తదితరులున్నారు.

# దేశానికి మన్మోహన్ సింగ్ అందించిన సేవలు మరువలేనివి

*చింతలపాలెం (ప్రభాత వార్త) డిసెంబర్ 28:*

దేశానికి మన్మోహన్ సింగ్ అందించిన సేవలు మరువలేనివి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప దినాల కార్యక్రమాలలో భాగంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని రాజకీయ,ఆర్థిక రంగాలలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, సానుకూల ఆలోచనలతో ఆర్థిక



సంస్కరణలతో దేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ పాత్ర మరువలేనిదని మన్మోహన్ సింగ్ దేశానికి చిరస్మరణీయమైన సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి , నాయకులు రామారావు, రంగాచారి , మతీన్, లక్ష్మా రెడ్డి, రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మహిళా ఉపాధ్యాయులే బోధన చేయాలి కస్తూర్బా విద్యార్థులు

*గరిడేపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*

మాకు మహిళా ఉపాధ్యాయులే బోధించాలంటూ మండల కేంద్రమైన గరిడేపల్లి లోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులు శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. గత 19 రోజులుగా కస్తూర్బా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మహిళా ఉపాధ్యాయులు సమ్మెలో ఉన్న కారణంగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు తరగతులు నిర్వహించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని మండల విద్యాధికారికి ఆదేశాలు అందాయి దీంతో మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కస్తూర్బా పాఠశాలకు పంపించారు. ఈ నేపథ్యంలో కస్తూర్బా పాఠశాలలో ఉన్న బాలికలందరూ మాకు మహిళా ఉపాధ్యాయులే కావాలని వారే మాకు తరగతులు నిర్వహించాలని వారు కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు నచ్చచెప్పి అధికారులు తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ విషయంపై మండల విద్యాధికారి చత్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆరుగురు



ఉపాధ్యాయులను ఎంపిక చేసి తాత్కాలికంగా కస్తూర్బా పాఠశాలలో తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అక్కడ విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులే కావాలని కోరినప్పటికీ వారు సమ్మెలో ఉన్నారని సమ్మె అనంతరం వారే తరగతుల నిర్వహిస్తారని నచ్చచెప్పి తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిక చేసిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు నష్టం జరగకుండా తరగతులు నిర్వహించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.




# గోరక్ష మహాపాదయాత్ర గురుస్వామిని పరమార్శించిన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, డిసెంబర్, 28 ప్రభాతవార్త*



కాశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు గోమాతతో గోరక్ష మహాపాదయాత్ర చేపట్టిన బాలక్రిష్ణ గురుస్వామి గత 25వ తేదీన చౌటుప్పల్‌కు వచ్చిన సందర్భంగా అస్వస్తతకు గురయ్యాడు. వెంటనే స్థానిక తంగడపల్లి రోడ్డులో గల కింగ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆస్పత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య విషయాలను వైద్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని, ఎంచుకున్న లక్ష్య సాధన కోసం ముందుకు సాగేలా భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నాడు. ఈ కార్యక్రమంలో రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆయ్యప్ప ఆలయ చైర్మన్ కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, నాయకులు సుర్వి నర్సింహా, చిలువేరు కృష్ణ తదితరులున్నారు.

# అయ్యప్ప మాలాదారణ స్వాములకు పండ్ల పంపిణీ

*చౌటుప్పల్, డిసెంబర్, 28 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో శనివారం పండ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నియోజవకర్గ అధ్యక్షులు ఎస్‌కె.జానీబాబు, ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌కె.బడేసాబ్, కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి.అరిఫ్, ఐఎన్‌టియుసి మండల ప్రధాన కార్యదర్శి ఎండి.చాంద్‌పాషాల ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేయగా, కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు చింతల సాయిలు, పెద్దగోని రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

# హైద్రాబాద్ బుక్ ఫెయిర్‌లో పాల్గొన్న దబ్బటి

*చౌటుప్పల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని ఆర్టీసి క్రాస్ రోడ్డులో గల ఎన్టీఆర్ స్టేడియంలో 37వ హైద్రాబాద్ బుక్ ఫెయిర్-2024లో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనను తిలకించి సమాజానికి ఉపయోగపడే పలు పుస్తకాలను చాలా ఉన్నాయని, యువత సెల్‌ఫోన్లకు పరిమితం కాకుండా ఇలాంటి పుస్తకాలను పఠించడం వల్ల సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలఅంతరాయం

*నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం ముకుందాపురం లోని33/11 కె.వి సబ్ స్టేషన్ లో 33రీజు లైన్ నూతన పనులు జరుగుతున్నందున ఈనెల 29న ఆదివారం ఉదయం 1100 గంటల నుండి మధ్యాహ్నం 300 గంటల వరకు ముకుందాపురం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఫీడర్ లకింద విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని నేరేడుచర్ల ఇంచార్జ్ ట్రాన్స్ కో ఏ ఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు

## ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

*గుండాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో 18 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో ఉదయం ఆరు గంటలకు అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద





పండితుల మంత్రోచ్ఛారణల తో హోమం నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాస్ శర్మ అర్చక బృందం చే సామూహిక సత్యసాయి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు హాజరై ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, గార్లపాటి సోమిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు జువారి కృష్ణయ్య, పొడిచేటి వెంకన్న, ఆవుల సురేందర్, సుదగాని రామచంద్రయ్య,నాంద్ర సిద్ధారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు**

*భువనగిరి రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు శనివారం భువనగిరి సబ్ జైలును సందర్శి



ంచారు. జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖి మాట్లాడుతూ వారికి న్యాయ సహాయం అందజేత , వివిధ కేసులలో కోర్టుకు హాజరు తీరు, 70 సంవత్సరాలు పైబడిన ఖైదీల కేసుల వివరాలు, జైలులో వారికి అందచేస్తున్న వసుతులు, ఏర్పాటుచేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ వ్యవస్థ పనితీరు అంశాలను పరిశీలించారు. అనంతరం జైలు అధికారులకు, ముఖ్య న్యాయ సహాయ న్యాయవాది ఎస్. జైపాల్, సహాయ న్యాయవాదులు ఎన్. రాజశేఖర్, ఎస్. సాయి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, నాగరాజులకు ఖైదీల పట్ల పాటించవలసిన తగు సూచనలు చేసారు.

## మాజీ ప్రధాని చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

*అడ్డగూడూరు, డిసెంబర్ 28, ప్రభాత వార్త:*

అడ్డగూడూరు మండలంలోని చిన్నపడిశాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మాజీ ప్రధాని మన్మోహన్సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. తదితరులున్నారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని అన్నారు. మాజీ ఎంపిటిసి చెన్నయ్య, మాధవరెడ్డి, పెద్దమల్లయ్య, సోమయ్య, నవీన్ తదితరులున్నారు.



## రజక మహాసభలను విజయవంతం చేయాలి: గాండ్ల బాలరాజు

*బీబీనగర్ డిసెంబర్ 28, ప్రభాతవార్త:*



తెలంగాణ రజక మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షులు గాండ్ల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఆదివారం జరిగే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రిజర్వేషన్ సమితి స్థాపించి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు రజక కులం బంధువులందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. చీ

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*గుండాల, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

ఇటీవల గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో చనిపోయిన నల్ల



రాంమల్లయ్య కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ శాసనసభ సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతి ని కుటుంబం సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని**

*రామన్నపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ, భువనగిరి డివిజన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ శిల్పిని అన్నారు. శనివారం మండలంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ.... వైద్యకేంద్రంలో వైద్యసేవలు సరిగా అందుతున్నాయా అని, మందులు ఇస్తున్నారా అని, వైద్యులు టైంకు వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్య సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించి ప్రజలకు అందించవలసిన ఆరోగ్య సేవలపై సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విని కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటో బోల్తా... వ్యక్తి మృతి

*గుండాల డిసెంబర్ 28 ప్రభాతవార్త :*



అతివేగంతో ఆజాగ్రత్తగా ఆటో నడపడంతో ఆటో పల్టీ కొట్టి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం గుండాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుండాల మండలం వస్తా కొండూరు గ్రామానికి చెందిన శెట్టిపల్లి ఉద్దిత్ తన ఆటోను అతివేగంతో నడుపుతూ సడన్ బ్రేక్ వేయడంతో పల్టీ కొట్టి అందులో ప్రయాణిస్తున్న గుండాల మండలం రామరం గ్రామానికి చెందిన మెంట యాదయ్య (65) తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం 108 ద్వారా జనగాం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమో చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

## సారూ...మా సమస్యలను పట్టించుకోరూ...?

**..డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారుల ఇక్కట్లు...**

**పట్టించుకోని అధికారులు....**

**...రెండు సంవత్సరాలు దాటుతున్నా సమస్యలపై...**

**దృష్టి సారించని తీరూ....?**

*మోతె,డిసెంబర్28,ప్రభాతవార్త:*

మండల కేంద్రంతోపాటు విబలాపురం,అప్పన్నగూడెం గ్రామాల్లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా హడావుడిగా లబ్దిదారులకు ఇల్లు కేటాయించి అప్పటి అధికారులు చేతులు దులిపేసుకున్నారు.ఎన్నికలు సమీపిస్తున్నందున నాటి అధికారులు గృహాల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించ ఆగమేఘాల మీద ఇల్లు కేటాయించడం విశేషం. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు అధికారులు కరెంటు సౌకర్యం కల్పించకపోవడంతో ఇళ్లన్నీ అంధకారంలో మగ్గుతున్నాయి.మరోవైపు డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో ఇంటినుండి వచ్చే నీరు బయటకు రావడంతో వీధులన్నీ మురికి కూపాలుగా మారాయి.దీంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి,వీటి తాకిడికి చాలామంది వ్యాధులబారిన పడి ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాలపై సంబందిత అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం మోతె,విబలాపురం, అప్పన్నగూడెం గ్రామాలలో 150డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇచ్చారు.గృహాలు ఇచ్చి 2 సంవత్సరాలు గడిచినా ఎక్కడి సమస్యలు అక్కడే తాండవిస్తున్నాయి.కరెంటు ,సిసి రోడ్ నిర్మాణం,డ్రైనేజీ సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నామని లబ్దిదారులు వాపోతున్నారు.కొంతమంది ఇంటికి విద్యుత్ సౌకర్యం లేక నేరుగా సమీపంలో ఉన్న స్తంభాలనుండి తీగలు లాక్కొని విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకొంటున్నారు.మరికొందరు లబ్దిదారులు ఏం చేయాలో తెలియక,ఎవరికి చెప్పాలో తెలియక చిన్నపిల్లలతో చీకటి గృహాల్లో కాలం వెళ్లదీస్తున్నారు.పేరుకు మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చారు తప్ప లబ్దిదారుల సమస్యలు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేదని అన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మోతె,విబలాపురం, అప్పన్నగూడెం గ్రామాలలోని డబుల్ బెడ్‌రూములలో నివసిస్తున్న లబ్దిదారులకు విద్యుత్,సిసి రోడ్డు నిర్మాణం ,డ్రైనేజి సమస్యలు తీర్చాలని అధికారులను వేడుకుంటున్నారు.విద్యుత్ సమస్యపై ట్రాన్స్‌కో ఏఈ శాంతిని వివరణ కోరగా,మూడు గ్రామాలలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు సంబందించిన విద్యుత్ లైన్ ఏర్పాట్లకు అంచనాలు రూపొందించి పంపామని తెలిపారు.సిసి రోడ్డు నిర్మాణం గురించి పిఆర్ ఏఈ రంగారావును చరవాణిలో వివరణ కోరగా,స్పందించలేదు.

**మురుగు కాల్వలు లేక అవస్థలు:**

డబుల్ ఇళ్లు ఇచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు డ్రైనేజి సరఫరా లేకపోవడంతో ఇళ్ల చుట్టూ మురికి నీరు చేరి దుర్వాసన వస్తుందని ,దోమలు,ఈగలు ఇంట్లోకి చేరి రోగాలబారిన పడుతున్నామని లబ్దిదారులు అంటున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

### సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు తప్పవు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*

వివిధ రకాల సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వపరంగా కఠినంగా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు. శనివారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి సిబ్బంది యొక్క హాజరు పుస్తకాన్ని పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది విధులకు రాకుండా గైర్హాజరు అయ్యారని ఆరా తీశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాల న్నారు.ఓ. పి రిజిస్టర్ ను పరిశీలించి, శనివారం ఎంతమంది రోగులు ఆస్పత్రికి వచ్చారని సంబంధిత అధికారులను ఆరా తీశారు. మందుల నిల్వ గురించి అడిగి, కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందు బాటులో ఉంచాలన్నారు.ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయ పాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో వార్డును పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లా డుతూ,..వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రిలో అందజేస్తున్న మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులను వృధా చేసుకోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, రాజారామ్,చిన్నా నాయక్, వైద్య అధికారులు అనిల్ కుమార్, కిరణ్, కరణ్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.





# జాతీయ రహదారుల పై సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి

### మున్సిపాల్టీ లలో రోడ్ల ప్యాచ్ పనులు పూర్తి చేయాలి
### జాతీయ రహదారుల పై బ్లాక్ స్పాట్ లు గుర్తించాలి
### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

శనివారం వెబెక్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్ల భద్రత పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత నెలలో జరిగిన సమావేశం లో జిల్లాలో ని అన్ని జాతీయ రహదారు లపై గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై తీసుకున్న చర్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ సూర్యాపేట వేణుమాధవ్ మాట్లా డుతూ పిల్లలమర్రి నుండి ఈనాడు ఆఫీస్ వరకు బ్లాక్ స్పాట్స్ గుర్తించటం జరిగిందని అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే 22 లొకేషన్స్ లో సైన్ బోర్డ్ లు, డంబెల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయవలసి ఉండి కానీ 4 లొకేషన్స్ లలో మాత్రమే ఏర్పాటు చేసారని మిగిలిన లొకేషన్స్ లలో త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం బైపాస్ సర్వీస్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్స్, ర్యాంప్ లు ఏర్పాటు చేయాలని ఖమ్మం జాతీయ రహదారి అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి సూర్యాపేట జాతీయ రహదారి 365 బి అన్ని భద్రత చర్యలు ఒక నెల రోజులలో పూర్తి చేస్తామని డి ఈ రాహుల్ తెలిపారు.అన్ని జాతీయ రహదారులపై తీసుకున్న భద్రత చర్యలకి సంబందించిన వివరములను సమర్పించాలని సూచించారు. జనగాం క్రాస్ రోడ్డు లో జరుగుతున్న పనుల వల్ల ప్రజలకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. కోదాడ జాతీయ రహదారి 67 వద్ద గల అప్రోచ్ రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకి సూచించారు. కోదాడ మిర్యాలగూడ రోడ్డు లో గోవిందాపురం వద్ద అలాగే మరికొన్ని మలుపుల వద్ద సైన్ బోర్డులు, లైటింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అంతర్గత రోడ్ల మరమ్మతుల పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అలాగే మున్సిపల్ కమిషనర్ ల పరిధిలో గల రోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చేపట్టిన పనులపై నివేదిక అందజేయాలని కలెక్టర్ ఈ ఈ ఆర్ బి సీతరామయ్య కు సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస రాజు, రోడ్లు అండ్ భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

### గ్రామకంఠం భూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేత
### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

*మిర్యాలగూడ, డిసెంబర్ 28 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌చౌక్ సమీపంలో ప్రధాన రోడ్డుపై ఫ్యాక్టరీ పుట్వేరి పేరిట చేపట్టిన అక్రమ రేకుల నిర్మాణాన్నిశనివారం అర్అండ్‌బి, ఫైర్, మున్సిపాలిటీ, రెవిన్యూ, పోలీస్‌శాఖలతో కలిసి జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్‌తో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్నేళ్లుగా ప్రభుత్వ భూముల ఆక్రమణలు..అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లుతమ దృష్టికి వచ్చిందన్నారు. ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ అక్రమ నిర్మాణాల జాబితాను సిద్ధం చేశారని, దశల వారీగా కూల్చివేతల ప్రక్రియచేపట్టనున్నట్లు చెప్పారు. పట్టణంలోని సర్వే నెంబర్ 992లో అక్రమంగా నిర్మించిన ఫ్యాక్టరీ పుట్వేర్‌కు ట్రేడ్‌కు లైసెన్స్ లేదని,ఈ రేకుల షెడ్‌ను ప్రభుత్వ నిబంధనల మేరకు తొలగించినట్లు తెలిపారు. ఈ భూమి గ్రామ కంఠంగా 1960లోనే నిర్ధారించినట్లుచెప్పారు. ప్రభుత్వ భూమిని కొందరు అక్రమించుకొని వ్యాపారాలకు లీజుకు ఇచ్చారు. దీంతో విచారణ చేపట్టి అక్రమణదారులకు, స్థలంలో వ్యాపారం చేస్తున్న వారికి నోటీసులు అందజేసినట్లు పేర్కొన్నారు. గడువు ముగిసినప్పటికీనోటీసులకు ఎలాంటి సమాధానం రాకపోవడంతో చట్టరీత్యా చర్యలు తీసుకున్నామన్నారు. చట్ట ప్రకారమే అక్రమణదారుల తొలగింపులుచేస్తున్నట్లు తెలిపారు. ఈ భూమిపై బినామి ట్రాన్సాక్షన్స్ యాక్టును అమలు చేసేందుకు జీఎస్టీ, స్టేట్ కమర్షియల్ టాక్స్, ఇన్కమ్ టాక్స్ శాఖలకు విచారణకు రిఫర్ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు ఎవరూ అక్రమించిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌హరిబాబు, సిఐలు కోటా కరుణాకర్, నాగార్జున, ఎస్ఐలు రాంబాబు, సైదిరెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.






### అధికారులు ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధం, తాగునీటిపై పర్యవేక్షణ చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 28*

శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో పారిశుద్ధం, తాగునీరు, తదితర అంశాలపై ఎం పి ఓ లతో సమీక్షించారు. పారిశుద్ధం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చ . గ్రామం తో పాటు, అన్ని ప్రభుత్వ సంస్థల్లో పారిశుద్ధం లోపించకుండా చూడాలని చెప్పారు. ప్రతిరోజు శానిటేషన్ ,తాగునీటిపై పర్యవేక్షణ చేయాల న్నారు. ఈ రెండు అంశాలతో పాటు , గ్రామాలలో తప్పనిసరిగా చేయాల్సిన పనులను తూ.చా తప్పకుండా చేయాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎంపీ ఓలు విధులకు గైర్హాజరు కావద్దని, ఒకవేళ గైర్హాజ రైనట్లయితే వారి సర్వీస్ ను డైస్ నాన్ కింద పరిగణిస్తామన్నారు .గ్రామం లోచేపట్టే అన్ని పనులు నాణ్యతతో ఉండాలని చెప్పారు. డివిజనల్ పంచాయతీ అధికారులు వారి పరిధిలో గ్రామ పంచాయతీలకు సంబం ధించి పారిశుద్ధం తాగునీటి సరఫరా అన్ని అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్య లను అక్కడికక్కడే పరిష్కరించాలని, జిల్లా స్థాయి వరకు సమస్యలు తీసుకురావద్దని చెప్పారు. గ్రామ పంచాయతీలలో జనవరి 15 లోగా పన్నువ సూళ్లను పూర్తి చేయాలని చెప్పారు . పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 31 నాటికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి మురళి, హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎంపీఓలు ఈ సమావేశానికి హాజరయ్యారు



### 35 ఎకరాలు ఉన్న తండ్రికి అన్నం పెట్టని కొడుకులు.

*తిరుమలగిరి డిసెంబర్ 28 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో భూతాల లక్ష్మయ్య కు ముగ్గురు కొడుకులు నలుగురు బిడ్డలు వీరికి అన్ని విధాలుగా చేసి కొడుకులకు బిడ్డలకు పెండ్లిలు చేసి అందరికీ సమానంగా వాటాలు చేసి అందరికీ అన్ని విధాలుగా వారి అవసరాలకు సమకూర్చి అందర్నీ సమాజంలో మంచిగా ఉండడం కొరకు చేసినప్పటికీ వృద్ధాప్యంలో కొడుకులు అతన్ని చూడకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నానని తెలిపారు శనివారం నాడు భూతాల లక్ష్మయ్య విలేకరులతో మాట్లాడుతూ ముగ్గురి కొడుకులకు 35 ఎకరాలు సమానంగా పంచి ఇచ్చానని కనీసం నాకు ఒక ఎకరం కూడా ఉంచుకోలేదని ఆయన ఆవేదనతో తెలిపారు కొడుకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న బాగోగులు చూసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పలుమార్లు పెద్దమనుషులకు చెప్పిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో తిరుమలగిరి తాసిల్దార్ కు మరియు పోలీస్ స్టేషన్లో కూడా వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట ఆర్డీవోను సంప్రదించ చిన ప్పటికీ ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి జిల్లా మంత్రులు స్పందించి నాకు మా కొడుకు నుండి బాగోగులు చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వేడుకుంటున్నాడు



విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364